ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 01-04- 2026 | సంపుటి: 16, | సంచిక: 357 | పేజీలు : 12, | వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



ప్రజాస్వామ్యయుతంగా

# మూసీ పునరుజ్జీవం

**ఏప్రిల్ 15 వరకు ఆన్లైన్లో అభిప్రాయ సేకరణ**

- నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ
- 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం) : మూసీ పునరుజ్జీవ పనులను ప్ర మని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సచివాలయం లో జరిగింది. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో musrirdc@gmail.com మెయిల్ ఐడీ ద్వారా మూసీ పున రుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటి నీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...

హర్మూజ్‌పై ట్రంప్

# పీఛేముడ్!

## జలసంధి తెరవకపోయినా ఓకే

**ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ముగింపుపై అంతర్గత చర్చలు**

- పశ్చిమాసియాలో భారీగా అమెరికా సైన్యం
- యుఎస్ ట్రిపోలీ నౌకతో పాటు 2500 మెరైన్స్ మోహరింపు
- మరో 10 వేల సైనికులను పంపే యోచనలో అమెరికా
- ఇరాన్ నౌకాదళం, క్షిపణి నిల్వలే ప్రధాన లక్ష్యాలుగా మార్పు
- హర్మూజ్ భద్రత తమ ప్రధాన లక్ష్యం కాదన్న వైట్ హౌస్



వాషింగ్టన్ డీసీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ హోర్ముజ్ విషయంలో వెనక్కి తగ్గినట్టు తెలుస్తోంది. ఈ మేరకు వైట్ హౌస్ సైతం హోర్ముజ్ జలసంధి తెరవడం తమ ప్రధాన లక్ష్యం కాదని వెల్లడించింది.

2లో

మెట్‌పల్లి మున్సిపాలిటీలో

# 'కో-ఆప్షన్' కోలాహలం

## ఆశావహుల కోటి ఆశలు!



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 31 (ప్రజా కలం)

మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న కో-ఆప్షన్ సభ్యుల పదవుల భర్తీ ప్రక్రియ మళ్లీ తెరపైకి రావడంతో పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మున్సిపల్ పాలకవర్గంలో కీలకమైన ఈ పదవులను దక్కించుకునేందుకు స్థానిక నేతలు, సామాజిక కార్యకర్తలు "కోటి ఆశలతో" ఎదురుచూస్తున్నారు.

**ఉత్కంఠ రేపుతున్న ఎంపిక ప్రక్రియ**

మున్సిపల్ చట్టం ప్రకారం.. పట్టణ పరిపాలనలో అనుభవం ఉన్నవారు లేదా మైనారిటీ వర్గాలకు చెందిన వారిని కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకుంటారు. వీరికి ఓటు హక్కు లేకపోయినప్పటికీ, కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొని తమ గళాన్ని వినిపించే అవకాశం ఉంటుంది. దీంతో ఈ గౌరవప్రదమైన పదవిని దక్కించుకోవడానికి ప్రధాన పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. పెరిగిన లాబీయింగ్ గత కొంతకాలంగా ఊరిస్తున్న ఈ ఎంపిక ప్రక్రియపై ఆశావహులు తమ తమ పార్టీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమ విధేయతను చాటుకుంటూ, పదవి ఇస్తే పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీలు ఇస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యేల ఆశీస్సుల కోసం పోటీ. సామాజిక సమీకరణాల లెక్కల్లో నిమగ్నమైన నేతలు. పదవి దక్కితే రాజకీయ భవిష్యత్తుకు బాటలు పడతాయని భావిస్తున్న యువ నాయకులు.

**ప్రజల్లో ఆసక్తి...**

సాధారణ కౌన్సిలర్ల ఎన్నికల మాదిరిగానే కో-ఆప్షన్ ఎంపిక కూడా ఉత్కంఠగా మారడంతో పట్టణ ప్రజలు కూడా దీనిపై ఆసక్తిగా చర్చిస్తున్నారు. ఎవరికి అదృష్టం వరిస్తుంది? అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుంది...? అన్నది ఇప్పుడు మెట్‌పల్లి రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది."పదవి ఏదైనా ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కాలని కోరుకుంటున్నాం. అధిష్టానం నిర్ణయం కోసం వేచి చూస్తున్నాం. అని ఒక ఆశావహుడు ఎన్నికల నగారా మోగకముందే తెర వెనుక రాజకీయాలు వేగవంతం కావడంతో, మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద సందడి నెలకొంది. చివరకు ఆ 'కోటి ఆశలు' ఎవరికి ఫలిస్తాయో వేచి చూడాలి!

శీతా మాతా మందిర్ తొక్కిసలాట..

# 8 మంది మృతి


**చైత్రమాసం చివరి మంగళవారం అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు**



- అదుపుతప్పి కిందపడిపోయిన మహిళలు
- 12 మందికిపైగా గాయాలు
- ఆలయం వద్ద భయానక పరిస్థితులు
- బీహార్ లోని నలంద జిల్లాలో విషాదం
- డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి దిగ్భ్రాంతి

పాట్నా: బీహార్లో తీవ్ర విషాదం నెలకొంది. నలంద జిల్లా మాఘ్రా గ్రామంలోని శీతా మాతా మందిర్లో భారీ తొక్కిసలాట జరగడంతో 8 మంది భక్తులు మృతిచెందారు. చనిపోయివారిలో అందరూ మహిళలే ఉన్నారు. 12 మందికిపైగా తీవ్ర గాయాలయ్యాయి. చైత్ర మాసం చివరి మంగళవారం కావడంతో.. తెల్లవారు జాము నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి పోటెత్తారు. అయితే ఒక్కసారిగా పరిస్థితి అదుపుతప్పి తొక్కిసలాట చోటుచేసుకుంది. దీంతో ఆలయం వద్ద భయానక పరిస్థితులు నెలకొన్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబు లెన్సు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బం దిగా మారింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని గాయపడినవారిని స్థానిక మోడల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతుల సంఖ్య పెరిగే చాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థా నికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరీ దిగ్భ్రాంతి వ్య క్తంచేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. బాధిత కుటుంబాలను అన్నిర కాలుగా ఆదుకుంటామని చెప్పారు.

## కలం కౌంటర్





# ఉద్యోగాలపై సీఎం చెప్పేవి కాకి లెక్కలే..


- బడ్జెట్ పత్రాలు అందుకే చింపాం..!
- మీడియా సమావేశంలో హరీశ్ రావు

హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం) : అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పహిల్వాన్ భాష మాట్లడుతున్నడని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. సోమవారం అసెంబ్లీ మీడియా హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

తరువాయి 2వ పేజీలో...



# చికెన్‌కు బ్రేక్!




**- రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపుల బంద్**

- ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మెకు వ్యాపారుల పిలుపు
- పౌల్ట్రీ కంపెనీల తీరుపై తీవ్ర అసంతృప్తి
- తగ్గిన మార్జిన్‌లతో వ్యాపారం కష్టమని ఆవేదన
- సుమారు 50 వేల దుకాణాలు మూతపడే పరిస్థితి
- మార్కెట్‌లో చికెన్ సరఫరా, ధరలపై ప్రభావం
- చర్చలు జరిగితేనే బంద్ ఉపసంహరణకు సంకేతం

హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం) : రాష్ట్రవ్యాప్తంగా చికెన్ వినియోగదారులకు భారీ షాక్ తగిలే పరిస్థితి నెలకొంది. తెలంగాణలోని చికెన్ షాపుల యజమానులు ఏప్రిల్ 1వ తేదీ నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చారు. పౌల్ట్రీ కంపెనీలు వ్యాపారులకు ఇచ్చే మార్జిన్‌ను గణనీయంగా తగ్గించడం, ఏకపక్షంగా ధరల నిర్ణయం తీసుకోవడం వంటి అంశాలపై తీవ్ర అసంతృప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

# ప్రజాస్వామ్యయుతంగా మూసీ పునరుజ్జీవం

మొదటి పేజీ తరువాయి...

అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగింద ని. ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1. ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తోమాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయి గా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

**ఏప్రిల్ 2 నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి**

ప్రజా పాలన –ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన –ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి గారి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

# ఉద్యోగాలపై సీఎం చెప్పేవి కాకి లేక్కలే..

మొదటి పేజీ తరువాయి...

చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ డొల్ల అని, అందుకే దానికి సంబంధించిన పత్రాలను చించివేశామని హరీష్‌రావు చెప్పారు. తెలంగాణ ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరిస్తున్నదని అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారని, కానీ ఆ హామీలను ఈ సర్కారు నెరవేర్చలేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని మాటతప్పారని అన్నారు. ప్రభుత్వ మోసాన్ని తెలిపేందుకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపామని, అందుకు నీటిపారుదల శాఖ పద్దుపై చర్చ సమయంలో మమ్మల్ని సస్పెండ్ చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్‌లు, ఉద్యోగాలపై నిలదీశామని అన్నారు. 16 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు సభలో ప్రభుత్వమే చెప్పిందని చెప్పారు. సీఎం రేవంత్ మాత్రం 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాకి లెక్కలు చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలపై మా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

**కేరళ ఎన్నికలు మీకు అవసరమేమో..? మాకు ప్రజా సమస్యలే ముఖ్యం : హరీష్ రావు**

0 అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడుపుతున్నారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ఫైనాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృథా చేశారన్నారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని..**

రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేదని అన్నారు. మీకు మా మీద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# హర్మూజ్‌పై ట్రంప్ పీఛేముడ్!

మొదటి పేజీ తరువాయి...

హర్మూజ్ జలసంధి పూర్తిగా తెరుచుకోకపోయినా ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని ముగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ట్రంప్ సన్నిహిత వర్గాలకు తెలిపినట్టు అంతర్జాతీయ మీడియా వెల్లడిం చింది. ఈ సముద్ర మార్గాన్ని బలవంతంగా తెరవడానికి ప్రయత్నించడం క్లిష్టమైనదిగా, యుద్ధాన్ని మరింత పొడిగించే ప్రమాదం ఉందని అమెరికా అంచనా వేస్తోంది. అందుకే తక్షణ లక్ష్యంగా జలసంధికాకుండా యుద్ధాన్ని త్వరగా ముగించడంపైనే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న భారీ సైనిక మోహరింపుతో విరుద్ధంగా కనిపిస్తోంది. యుఎస్ ట్రిపోలీ యు ద్ధనౌకతో పాటు 2500 మందికి పైగా మెరైన్స్ ఇప్పటికే రంగంలోకి దిగగా, మరో 10 వేల భూ సేనలను పంపించే అంశాన్ని కూడా ట్రంప్ పరి శీలిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో ఇరాన్ అణు సామర్థ్యాన్ని దెబ్బతీయడానికి యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకునే సంక్లిష్ట ఆపరేషన్పై కూడా ఆలోచన కొనసాగు తోంది. ఇటీవల ట్రంప్, ఆయన సలహాదారులు హర్మూజ్ జలసంధిని బలవంతంగా తెరవడం యుద్ధాన్ని నాలుగు నుంచి ఆరు వారాలగడువును దాటి మరింత పొడిగిస్తుందని భా వించినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో వ్యూహాన్ని మార్చి, ఇరాన్ నౌకాదళం మరియు క్షిపణి నిల్వలను బలహీనపరచడం, తరువాత దౌత్య ఒత్తిడితో వాణిజ్య రవాణాను పునరుద్ధ రించే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించి నట్లు తెలుస్తోంది. అవసరమైతే యూరప్, గల్ఫ్ మిత్రదేశాల సహకారంతోజలసంధిని తిరిగి తెరవాలని అమెరికా భావిస్తోంది. వైట్ హౌస్ వర్గాలు కూడా హర్మూజ్ జలసంధి భద్రత ప్రస్తు తం ట్రంప్ నిర్దేశించిన ప్రధాన లక్ష్యాల్లో లేదని స్పష్టం చేశాయి. మరోవైపు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో యుద్ధం ముగిసిన తర్వాత ఏ విధంగానైనా జలసంధి తిరిగి తెరు చుకుంటుందని పేర్కొన్నారు.

# చికెన్‌కు బ్రేక్!

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రంలో ఇప్పటికే పెరుగుతున్న వ్యయభారం మధ్య చికెన్ వ్యాపారం కొనసాగించడం కష్టసాధ్యమైందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాపుల అద్దెలు, విద్యుత్ చార్జీలు, కార్మికుల వేతనాలు, రవాణా ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే మార్జిన్ తగ్గిపోవడంతో వ్యాపారాలు నష్టాల్లోకి జారుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తాము జీవించలేమని, అందుకే చివరి దశగా బంద్ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. ఈ బంద్ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా ఉండే అవకాశముంది. సుమారు 50 వేల వరకు చికెన్ దుకాణాలు మూతపడే పరిస్థితి ఏర్పడనుంది. దీంతో నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు అన్నిచోట్ల చికెన్ సరఫరా ఒక్కసారిగా తగ్గిపోవడం ఖాయం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో చికెన్ ధరలు కిలోకు రూ.350 నుంచి రూ.370 వరకు పెరిగినట్లు సమాచారం. బంద్ కొనసాగితే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చికెన్ సరఫరా నిలిచిపోవడం వల్ల హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా చికెన్ ఆధారిత వంటకాలపై ఆధారపడిన వ్యాపారాలపై ప్రభావం ఎక్కువగా ఉండనుంది. వినియోగదారులు ప్రత్యామ్నాయంగా మటన్, చేపలు, గుడ్లు వంటి వాటి వైపు మొగ్గుచూపే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

ఇదిలా ఉండగా, పౌల్ట్రీ కంపెనీలు తమ విధానాలను సవరించి వ్యాపారులకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటేనే బంద్ ఉపసంహరణపై ఆలోచిస్తామని చికెన్ షాపుల యజమానుల సంఘం స్పష్టం చేసింది. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ జోక్యం అవసరమని కూడా వారు కోరుతున్నారు. చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం కనుగొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామంతో రాబోయే రోజుల్లో మార్కెట్ పరిస్థితులు ఎలా మారుతాయన్నదానిపై ఆసక్తి నెలకొంది. వినియోగదారులు, వ్యాపారులు, పౌల్ట్రీ కంపెనీల మధ్య నెలకొన్న ఈ వివాదం ఎంత త్వరగా పరిష్కారమవుతుందో చూడాల్సి ఉంది. ప్రస్తుతం మాత్రం రాష్ట్రవ్యాప్తంగా చికెన్ మార్కెట్‌లో అనిశ్చితి వాతావరణం నెలకొన్నది.

# ఎల్డీఎఫ్ గెలుపును కోరుకుంటున్న మోదీ



కన్నూరు: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు.

**రెండు సిద్ధాంతాల మధ్య పోరు**

ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ–లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు.

**శబరిమలపై ఎందుకు మౌనం?**

ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు.

తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

# కల్తీసారా తాగొద్దంటే బద్నాం చేస్తారా?

## - ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్



హైదరాబాద్, మార్చి 31: తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు. ఈ సంద ర్భంగా సినీతారలపై అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీతారలు కూడా టెస్ట్ చేయించుకోవాలని ఆయన సూచించారు. వారిపైనే అధికంగా డ్రగ్స్ ర్యూమర్స్ ఉన్నాయని గుర్తుచేశారు. కానీ రాజకీయ నాయకులపై ఈ పుకార్లు తక్కువేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలంటూ సినీనటులకు సూచించారు. డ్రగ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే షూటింగ్స్‌లో పాల్గొనేందుకు అనుమతించాలని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ బారినపడిన వారు చిత్ర పరిశ్రమలలోనే అధికంగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. సీఎం రేవంత్ మద్యం, ధూమం వంటివాటికి దూరంగా ఉంటారన్నారు. తాము కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనుకుంటున్నామని అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పసారాకు శతాబ్దాల చరిత్ర ఉందని అనిరుధ్‌రెడ్డి ఇటీవల వెల్లడించారు. ఈ రకమైన సారా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. గతంలో దీన్ని తాగి 110 ఏళ్లు బతికారని ఆయన వివరించారు. అనిరుధ్ వ్యాఖ్యలపై ప్రజలు తమదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు.


# దేశంలో ఇంధన పరిస్థితి అదుపులో ఉంది

## - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



వావ్ థరాద్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇంత సంక్షోభంలోనూ ఇండియాలో పరిస్థితి అదుపులో ఉందని చెప్పారు. భారత్ సమర్ధవంతంగా అమలు చేస్తున్న విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రి గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు అసర్వా–అసర్వా–ఖేద్‌బ్రహ్మ రైలు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ, జాతీయ సంఘీభావం అవసరమైన ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నేతలు భయాలు, వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారని తప్పుపట్టారు. చిక్కులు మరింత పెరుగుతాయని కాంగ్రెస్ ఎదురుతెన్నులు చూస్తోందని, తమ రాజకీయ ప్రయోజనాల కోసం పరిస్థితిని వాడుకునేందుకు రాజకీయ రాబందులా ఎదురు చూస్తోందని విమర్శించారు. సోలార్ విద్యుత్ రంగంలో గుజరాత్ ముందంజలో ఉంటూ వెలుగులు విరజిమ్ముతోందని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో దేశంలోనే గుజరాత్ ముందుందని అన్నారు. 2010లో తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మల్టీ టెక్నాలజీ ప్రాజెక్టు అయిన సోలార్ పార్క్‌ను ఏర్పాటుకు చొరవ తీసుకున్నానని,అది ఈ ప్రాంతంలో సోలార్‌ఎనర్జీ మూవ్‌మెంట్‌కుఎంతో దోహదపడిందనిగుర్తు చేశారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు



కరీంనగర్, మార్చి 31: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క – సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హుజురాబాద్‌లో నమోదైన కేసును ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేసింది. ఈ కేసుపై సీఐడీ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు నోటీసులు ఇచ్చిన సీఐడీ.. ఏప్రిల్ 4న హైదరాబాద్ లక్డీకాపూల్‌లో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సిందిగా స్పష్టంగా పేర్కొంది. సమ్మక్క–సాలరమ్మ జాతర సందర్భంగా కౌశిక్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు కూడా ఆందోళన చేశారు. దీంతో వారందరినీ హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నోటీసులు ఇచ్చారు సీఐడీ అధికారులు. దాదాపు 20 మందికి నోటీసులు అందజేశారు. సీఐడీ నోటీసులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే సీఐడీ నోటీసులు జారీ చేసిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

ప్రజా కలం
బుధవారం, ఏప్రిల్ 1, 2026

## నామమాత్రంగా కమ్యూనిస్ట్ పార్టీలు

భారత రాజకీయ చరిత్రలో ఒకప్పుడు శక్తివంతమైన శక్తిగా, పేద ప్రజల గొంతుకగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు నామమాత్రంగా మిగిలాయి. ప్రజల తరఫు, కార్మికుల తరఫున ఎన్నో పోరాటాలుచేసి, హక్కుతు సాధించిన కమ్యూనిస్టులను ఇప్పుడు పట్టించుకునేవారు తగ్గిపోతున్నారు. ఉద్యమాల వరకు మాత్రమే వాటిని ఆదరిస్తున్నారు. ప్రజా ప్రదినిధులుగా చట్ట సభలకు మాత్రం పంపడం లేదు. ఇందుకు కారణం వారు అనుసరిస్తున్న బూర్జువా విధానాలే. తాజాగా సీపీఎం (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా – మార్క్సిస్ట్) నేత ప్రకాశ్ కారత్ విజయవాడలో చేసినవ్యాఖ్యలు ఈ పార్టీల పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ప్రధాని మోదీ విదేశాంగ విధానంపై, ముఖ్యంగా పశ్చిమాసియా యుద్ధంపై భారత వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. కానీ ఈ విమర్శలు వాస్తవ భౌగోళిక రాజకీయాలకు దూరంగా, ఆదర్శవాదపు కోణంలోనే ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రధాని మోదీ అమెరికాకు సాగిలపడ్డారని కారత్ ఆరోపించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను భారత్ ఖండించకపోవడాన్ని ఆక్షేపించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను ఖండించకపోవడంపై విమర్శలు చేశారు. పశ్చిమాసియా యుద్ధంపై భారత వైఖరిని 'దారుణం'గా ఉందని అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలు వినడానికి భావోద్వేగపూరితంగా అనిపించినా, వాస్తవ భౌగోళిక రాజకీయాల దృష్ట్యా ఇవి అప్రాయోగికం. భారత్ ప్రస్తుతం బహుళ ధ్రువాల విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోంది. ఇరాన్‌తో మంచి సంబంధాలు ఉన్నప్పటికీ, అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం, ఇజ్రాయెల్‌తో రక్షణ సహకారం దేశ జాతీయ ప్రయోజనాలకు కీలకం.రష్యాతో భారత్ స్నేహంపై ఇప్పటికే అమెరికా అసంతృప్తిగా ఉంది. టారిఫ్‌లు, ఆర్థిక ఒత్తిళ్లు విధిస్తోంది. ఇరాన్ దాడులను ఖండిస్తే అమెరికా మరింత ఆగ్రహించి, పాకిస్తాన్‌ను చేరదీసే ప్రమాదం ఉంది. ఇక ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇజ్రాయెల్ భారత్‌కు ఆయుధ సాయం అందించింది. ఇరు దేశాల మధ్య రక్షణ, వ్యవసాయం, సాంకేతిక రంగాల్లో గాఢమైన సహకారం ఉంది. ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తే ఈ సత్సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.ఇరాన్‌తో భారత్‌కు చమురు సరఫరా, చాబహార్ ఓడరేవు వంటి వ్యూహాత్మక అవసరాలు ఉన్నాయి. కానీ కశ్మీర్ అంశంలో ఇరాన్ పాకిస్తాన్‌కు మొగ్గుచూపడం గమనార్హం. కశ్మీరీలు ఇరాన్ ప్రజలకు విరాళాలు పంపించగా, ఇరాన్ కశ్మీర్‌ను, భారత్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని ట్వీట్ చేసింది. దీనికి పాకిస్తాన్ అభ్యంతరం చెప్పగానే ఆ ట్వీట్‌ను తొలగించింది. ఇది ఇరాన్ ప్రాధాన్యతలను స్పష్టం చేస్తుంది.రాజకీయాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఒకప్పుడు బలంగా ఉండేవి. ఈశాన్య రాష్ట్రాలు, కేరళలో అధికారంలో ఉండేవి. కానీ కాలానుగుణంగా మారకపోవడం, పాత విధానాలనే అవలంబిస్తుండడంతో కమ్యూనిస్టులకు ఆదరణ తగ్గుతోంది. 2004లో సీపీఎంకు 40కిపైగా ఎంపీలు ఉన్నారు. నాడు యూపీఏ ప్రభుత్వం సీపీఎం మద్దతుతోనే ఏర్పడింది. కానీ 2014 నాటికి 9 సీట్లకు పడిపోయింది. 2019లో కేవలం 3 సీట్లు గెలిచింది. 2024లో 4 స్థానాల్లో విజయం సాధించింది.కమ్యూనిస్టు పార్టీలు ఇప్పటికీ 20వ శతాబ్దపు ఆదర్శాలతోనే బతికున్నాయి. మారుతున్న భౌగోళిక రాజకీయాలను, వ్యూహాత్మక అవసరాలను అర్థం చేసుకోలేకపోతున్నాయి. ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం, భారత ఆర్థిక వ్యవస్థ మార్పులకు అనుగుణంగా తమ సిద్ధాంతాలను మార్చుకోలేదు. దేశ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించే సామర్థ్యం కమ్యూనిస్టులకు ఉంది. కానీ వారు ఎప్పుడూ ప్రతిపక్ష పాత్రకే పరిమితమయ్యారు. విమర్శలు చేయడం తప్ప, పరిష్కారాలు సూచించడంలో విఫలమయ్యారు. 'నేలవిడచి సాము చేయడం' వల్ల ప్రజాదరణ కోల్పోయారు. సీపీఎం, సీపీఐల మధ్య మాత్రమే కాకుండా, పార్టీల లోపల కూడా తీవ్ర విభేదాలు ఉన్నాయి.ఒకప్పుడు కార్మికులు, రైతాంగం మధ్య బలమైన పునాది ఉన్న కమ్యూనిస్టు పార్టీలు, ఇప్పుడు ఆ వర్గాల నుంచి కూడా దూరమయ్యాయి. ట్రేడ్ యూనియన్ ఉద్యమాలు, రైతు పోరాటాల్లో పార్టీల పాత్ర క్షీణించింది. భారత్ కమ్యూనిస్టు విధానాలను అనుసరిస్తే చాలా దేశాలకు దూరమయ్యే ప్రమాదం ఉంది.






# లక్ష్యసాధనతోనే ఉజ్వల భవిష్యత్తు

### పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ - గాయత్రి డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సంబరాలు

పెద్దపల్లి,మార్చి 31:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) నేటి యువత సోషల్ మీడియా వ్యామోహానికి లోనుకాకుండా,తమలోని సృజనాత్మక నైపుణ్యాలను గుర్తించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ విద్యార్థులకు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వీడ్కోలు మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్‌లతో కలిసి ఏసీపీ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని,సాంకేతికతను జ్ఞాన సముపార్జనకే వాడాలని హితవు పలికారు. అనంతరం ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ ఉద్యోగాల వైపే కాకుండా ప్రైవేట్ రంగంలో ఉన్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో కృషి చేస్తే విజయం తప్పక వరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.డిగ్రీ పూర్తి చేసుకుని బయటకు వెళ్తున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి కళాశాలకు,తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం శాతవాహన యూనివర్సిటీ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు, అలాగే ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాల్లో సేవలందించిన వాలంటీర్లకు ఏసీపీ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన జానపద,సినీ నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి తరానికి మహనీయుల సేవలు చాటిచెప్పాలి



### - అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి,మార్చి 31:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో జరగబోయే మహనీయుల జయంత్యుత్సవాలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో,తన ఛాంబర్ లో జయంతోత్సవాలకు సంబంధించి కార్యనిర్వహణ పై సమావేశాన్ని అదనపు కలెక్టర్ డి వేణు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ఏప్రిల్ 5న డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా మహనీయుల జీవిత చరిత్రను,వారు సమాజానికి చేసిన సేవలను నేటి తరానికి చాటిచెప్పేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రచారంలో భాగంగా కరపత్రాలు,గోడ పత్రికల ముద్రణతో పాటు ప్రధాన కూడళ్లలో విగ్రహాల అలంకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉత్సవాల నిర్వహణలో కుల సంఘాల, ప్రతినిధులు,మేధావుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి,మండల రవీందర్,వివిధ దళిత కుల సంఘాల నాయకులు, సంఘాల ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి జిల్లాకు కీర్తి తీసుకురావాలి

### - జిల్లా విద్యాధికారి శారద




పెద్దపల్లి,మార్చి31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన క్రీడలను అలవర్చుకుని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై, జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి శారద పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఐటిఐ కళాశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను ఆమె ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన 800 మీటర్ల పరుగు పందెం పోటీని ఆమె జెండా ఊపి ప్రారంభించి విద్యార్థులను ఉత్సాహపరిచారు.అనంతరం జరిగిన సభలో జిల్లా యువజన మరియు క్రీడా అధికారి సురేష్ మాట్లాడుతూ ఈ ఎంపిక పోటీలకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 28 మంది బాలబాలికలు హాజరయ్యారని తెలిపారు.ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలకు పంపనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ లక్ష్మణ్,జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు వేల్పుల సురేందర్,దాసరి రమేష్,సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుల శోభారాణి, కొమురోజు శ్రీనివాస్,పలువురు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేబుల్ కట్ అవ్వొద్దు నెట్‌వర్క్ ఆగవద్దు

### అభివృద్ధి పనుల్లో సమన్వయం తప్పనిసరి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,మార్చి 31:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.రామగుండం పరిధిలో పలు చోట్ల డ్యామేజైన బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ మరో మారు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆర్ అండ్ బీ,మిషన్ భగీరథ,ఎన్.పి.డి.సి.ఎల్,లోకల్ బాడీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కలెక్టర్ సూచించారు.నూతన విద్యుత్ పోల్స్, త్రాగు నీటి పైప్ లైన్,రోడ్ల నిర్మాణం,ఇతర అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ఆ ప్రాంతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్యామేజ్ కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సెల్ ఫోన్ నెట్ వర్క్ సజావుగా కొనసాగేందుకు వేసవి కాలంలో విద్యుత్ కోతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని,మెయింటెనెన్స్ పనుల నిమిత్తం కరెంట్ కోతలు విధించే అవసరం వస్తే బ్యాకప్ ముగిసే లోపు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగేలా చూడాలని అన్నారు.సెల్ ఫోన్ సిగ్నల్, బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ సంబంధించి ప్రతి నెలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కాళిందిని,ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్,సి సెక్షన్ సూపరింటెంట్ కుమార స్వామి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలీప్ ఆధ్వర్యంలో మహిళా శక్తి కేంద్రం లో నైపుణ్య శిక్షణ 15 రోజుల కార్యక్రమం

### - కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్



ఎండపల్లి, మార్చి 31 :( ప్రజా కలం ప్రతినిధి )జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో మంగళవారం రోజున అలీప్ ఆధ్వర్యం లో మహిళ శక్తి కేంద్రం లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అలీప్ అధ్యక్షులు రమాదేవి, ప్రాజెక్టు ఆఫీసర్ కాసీం కో-ఆర్డినేటర్ వంశీ, ఎంఎస్ఎంఇ కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడు తూ మహిళలకు మహిళా శక్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం 15 రోజులు ఉంటుఃదని ఇందులో మగ్గం వర్క్, బ్యూటీ పార్లర్ ఇందులో ఎవరికి అనుకూలంగా ఉన్న కోర్సులో వాళ్లు 15 రోజులు శిక్షణ తీసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివో అధ్యక్షులు, సిఏలు, మహిళా గ్రూప్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హరీష్ రావుపై 'విజయ' బాణం

### బీఆర్ఎస్ నైజమే బురద చల్లడం - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ధ్వజం



పెద్దపల్లి, మార్చి 31:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే బీఆర్ఎస్ పార్టీ నైజంగా మారిందని,హరీష్ రావు ప్రతిరోజూ అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తీవ్రస్థాయిలో విమర్శించారు. అసెంబ్లీ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ తాజాగా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకే అత్యధిక సమయం కేటాయించినప్పటికీ,తమ గొంతు నొక్కారని హరీష్ రావు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.అసెంబ్లీ రికార్డుల ప్రకారం హరీష్ రావు 4 గంటల 16 నిమిషాలు, కేటీఆర్ 1 గంట 44 నిమిషాలు మాట్లాడారని వీరిద్దరూ కలిపి దాదాపు 6 గంటల సమయం సభలో గడిపారని విజయ రమణారావు వెల్లడించారు.ఇది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,మంత్రులు,చివరికి ముఖ్యమంత్రి కంటే కూడా మూడు గంటలు ఎక్కువ సమయమని ఆయన స్పష్టం చేశారు.ఇంత సమయం ఇచ్చినా గొంతు నొక్కారని అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని,రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ఆడటంలో హరీష్ రావు దిగజారిపోయారని మండిపడ్డారు.ప్రజా సమస్యల కోసం రాత్రి 10 గంటల నుండి అర్ధరాత్రి వరకు కూడా అసెంబ్లీని నడిపితే,దానిని దిశానిర్దేశం లేని సభ అని విమర్శించడం కేవలం ప్రభుత్వంపై బురద చల్లడమేనని ఆయన పేర్కొన్నారు.అన్ని పద్దులపై చర్చ జరిగిన తర్వాత చివర్లో వాకౌట్ చేయడం బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు.గత 10 ఏళ్లలో కేసీఆర్,కేటీఆర్ చేసిన ప్రసంగాలను ఎథిక్స్ కమిటీకి పంపాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.మైనింగ్ అక్రమాలపై ప్రభుత్వం సిబి సిఐడి విచారణకు సిద్ధమని ప్రకటించినా,హౌస్ కమిటీ కావాలని పట్టుబట్టడంలో అర్థం లేదని ప్రశ్నించారు.గతంలో దళితుడైన భట్టి విక్రమార్క కి ప్రతిపక్ష నేత హోదా దక్కకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన బీఆర్ఎస్,ఈరోజు స్పీకర్ దళితుడు కావడంతోనే సభను రాద్ధాంతం చేస్తోందని ఆరోపించారు.కవిత జైలులో ఉన్నప్పుడు బీజేపీ నేతల కాళ్లు పట్టుకోవడానికి ఢిల్లీ చుట్టూ తిరిగిన కేటీఆర్, హరీష్ రావులు ఇప్పుడు గత పదేళ్లలో దోచుకున్న ఆస్తుల పంపకాల్లో తేడాలు రావడంతో కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు.వరుస ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతున్నా బీఆర్ఎస్ నాయకత్వానికి జ్ఞానోదయం కావడం లేదని,రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని విజయ రమణారావు ధీమా వ్యక్తం చేశారు.

## పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా పలు పత్రికల పాత్రికేయులకు సన్మానాలు

### - పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న ఆధ్వర్యంలో సన్మానాలు

ఎండపల్లి, ధర్మారం మార్చి 31 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం లో పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో జరిగిన వార్షికోత్సవం సందర్భంగా ధర్మారం మండలాని కి చెందిన పలు పత్రికల పాత్రి కేయులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న ఆధ్వర్యం లో శాలువాల తో ఘనంగా సత్కరించారు. అట్లాగే ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న తెలంగాణ వాణి రిపోర్టర్ సుంచు మల్లేశం ను శాలువాతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఐజేయు పాత్రికేయ మండల అధ్యక్షులు ఏనుగు తిరుపతిరెడ్డి, నమస్తే తెలంగాణ రిపోర్టర్ దేవి రాజ మల్లయ్య, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, సిటీ కేబుల్ రిపోర్టర్ చంద్రమౌళి, సూర్య రిపోర్టర్ గూడూరి లక్ష్మణ్, ప్రజా జ్యోతి రిపోర్టర్ ఏదుల్ల ప్రభాకర్, టీవీ9 రిపోర్టర్ స్వామి, నినాదం రిపోర్టర్ మదన్మోహన్, లోకల్ యాప్ రిపోర్టర్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి కన్నెర్ర.. నేలవాలిన మొక్కజొన్న




## – కన్నీరుమున్నీరవుతున్న రైతు

పెద్దపల్లి,మార్చి 31:( ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

( పకృతి వైపరీత్యం అన్నదాత ఆశలను అడియాశలు చేసింది. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట చేతికి వచ్చే తరుణంలో, సోమవారం రాత్రి ఈదురుగాలి రూపంలో వచ్చిన గండం ఓ రైతును నిలువునా ముంచేసింది. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు పల్లె మల్లేశం ఉదంతం ఇప్పుడు స్థానికంగా అందరినీ కలచివేస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. కొత్తపల్లి గ్రామానికి చెందిన పల్లె మల్లేశం తనకున్న నాలుగు ఎకరాల భూమిలో ఎంతో కష్టపడి మొక్కజొన్న పంటను సాగు చేశారు. పెట్టుబడి కోసం అప్పులు తెచ్చి, రాత్రింబగళ్లు శ్రమించి పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. ప్రస్తుతం పంట కోత దశకు చేరుకోవడంతో, ఈసారి మంచి దిగుబడి వస్తుందని, తద్వారా తన కష్టాలు తీరుతాయని ఆయన ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే, సోమవారం రాత్రి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. ఈ గాలుల ధాటికి మల్లేశం సాగు చేసిన నాలుగు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా నేలవాలింది. ఎకరానికి వేల రూపాయల చొప్పున పెట్టిన పెట్టుబడి అంతా కళ్లముందే మట్టిపాల కావడంతో ఆ రైతు హృదయం ద్రవించిపోయింది. తెల్లవారి పొలానికి వెళ్లి చూసిన మల్లేశం, నేలవాలిన పంటను చూసి కన్నీరుమున్నీరయ్యారు. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక, కుటుంబ పోషణ భారమై పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి వస్తుందన్న ఆశతో ఉన్న తరుణంలో ప్రకృతి కన్నెర్ర చేయడం తనను కోలుకోలేని దెబ్బ తీసిందని బాధితుడు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని ఆయన కోరుతున్నారు. తనలాంటి పేద రైతును ఆదుకోవడానికి తగిన నష్టపరిహారం అందించి, ఆదుకోవాలని పల్లె మల్లేశం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అధికారుల చొరవతోనే తనకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో కొత్తపల్లి గ్రామ రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు, ప్రభుత్వం తమకు అండగా నిలవాలని కోరుతున్నారు.

# ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు - జూన్ 2 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు



పెద్దపల్లి మార్చి 31:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సీఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు పై సీఎస్ కే.రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక అదనపు సంస్థల కలెక్టర్ జె. అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, ప్రభుత్వ ఉద్దేశం ప్రజలకు వివరించడంలో ఎటువంటి లోపాలు ఉండవద్దని అన్నారు. గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ మంత్రి వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామ సభ ముఖ్యమంత్రి సందేశంతో ప్రారంభించాలని అన్నారు. ప్రభుత్వం పథకాల లబ్ధిదారుల పేర్లను గ్రామంలో చదివి వినిపించాలని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల లబ్ధిదారుల వారు పొందుతున్న లబ్ధి గురించి మాట్లాడించాలని అన్నారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు పాలు లేదా రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం పని చేస్తుంది అనే భావన ప్రజలలో వచ్చేలా అధికారులు పని చేయాలని అన్నారు. గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ కే.రామ కృష్ణ రావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ ప్రోగ్రాంకు మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు. గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామ సభలో నూతన సాగు పద్ధతులు, పంట మార్పిడి విధానం, యూరియా వాడకం తగ్గించడం, ఆర్గానిక్ ఫార్మింగ్ వంటి పలు అంశాల పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభ నిర్వహణకు సంబంధించిన బిల్లులు త్వరగా చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ సభ తరహాలో మున్సిపాలిటీలలో వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వార్డు సభలను పూర్తిస్థాయిలో రికార్డు చేసే ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని సిఎస్ అధికారులకు సూచించారు ఈ సమావేశంలో సిపిఓ రవీందర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటించాలి

## ట్యాగ్ ఐన మిల్లులకే ధాన్యాన్ని తరలించాలి

### రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి - సెంటర్ ఇన్చార్జిలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. - డిఆర్డీవో, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి

( వరంగల్/ పర్వతగిరి ) మార్చ్ 31, ప్రజాకలం ప్రతినిధి.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని డిఆర్డిఓ, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. మంగళవారం డిఆర్డిఏ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) రాణి రుద్రమదేవి జిల్లా సమైక్య ఆధ్వర్యంలో పర్వతగిరి మండల లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు, ట్యాబ్ ఆపరేటర్లకు, సెంటర్ ఇన్చార్జి లకు సెర్ప్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిఆర్డిఓ రాంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దళారి వ్యవస్థ నిర్మూలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే దృఢమైన సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఊరూరా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేటాయించిన మిల్లులకే వరి ధాన్యాన్ని తరలించాలని నిర్వాహకులకు సూచించారు. సెంటర్లో మౌలిక వసతులు కల్పించాలని, సెంటర్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సెంటర్ ఇన్చార్జ్లు (వివో ఏలు) బాధ్యతయుతంగా వ్యవహరించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి,




మార్కెటింగ్ డిపిఎం దాసు, ఇతర డిపిఎంలు రేవతి వరలక్ష్మి, జిల్లా సమస్య అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు రజిత, స్వప్న, ఉమా, ఏపీఎంలు సుధాకర్, రాజీరు, సీసీలు గోలి కొమురయ్య, సుధాకర్, శ్యాంసన్, సెంటర్ ఇన్చార్జ్లు వివోఏలు, మహేశ్వరి నర్మదా, జ్యోతి, రాధిక, రేణుక, పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల (కమిటీ మెంబర్లు) నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులకు తక్షణ నష్టపరిహారం ఇవ్వాలి -సిపిఎం డిమాండ్

నిర్మల్ మార్చి 31(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రైతులు భారీగా నష్టపోయారని, వారికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని సిపిఎం పార్టీ నిర్మల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొమ్మెన సురేష్, మాట్లాడుతూ కురిసిన వర్షాలు, బలమైన గాలుల కారణంగా జిల్లాలో వివిధ రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా మామిడి పంట, నువ్వుల పంట, ఆరబెట్టిన పసుపు కొమ్ములు, మొక్కజొన్న, వరి తదితర పంటలు నేలకొరిగి రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి, వ్యవసాయ అధికారులతో పంట నష్టం పై సమగ్ర సర్వే నిర్వహించి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి కనీసం రూ. 50,000 చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రభుత్వం రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

### అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి

# చిత్రపటానికి పాలాభిషేకం

## – తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ )

ఖమ్మం మర్చి 31(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం మయూర్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ఫోటోకి పాలభిషేకం చేశారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మౌనం వీడలాని అన్నారు . సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు . గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు . అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి కి ఉద్యమకారుల అందరి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు . ఇలాగే ప్రతి ఒక రాజకీయ పార్టీ మరియు వివిధ కుల సంఘం నాయకులు గళం విప్పి ఉద్యమకారుల తరపున నిలబడి తమకు న్యాయం జరిగేంతవరకు సహాయ సహకారాలతో పాటు మద్దతు తెలపాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్



సౌకర్యంగా కలపిస్తామన్నారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వాగ్దానాలను నెరవేర్చకపోవడం బాధగా అనిపించిందని , ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని , ఉద్యమకారులకు ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని అభిప్రాయపడ్డారు . దీనిపై కమిటీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని , దాంతో మరింత ఆలస్య మవుతుందని విజయశాంతి తెలిపారు దానిపై ఉద్యమకారులందరూ హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం , రడశీ సురేష్ , లింగన బోయిన సతీష్ , బత్తిన మధుగౌడ్ , రవిచంద్ర చౌహాన్ , ఎస్ డి బురాన్ , ఆసిఫ్ , దరిపల్లి వీరబాబు , భుక్య శ్రీనివాస్ నాయక్ , అజ్మీరా వీరన్న నాయక్ , ఎస్.కే.సలీం , గాజుల రవి , మెట్టు వెంకటేశ్వర్లు , దాసరి శ్రీనివాస్ , దొడ్డా శ్రీనివాస్ రెడ్డి , రవీంద్ర నాయక్ , కొట్టే ఉపేందర్ , గాలి రాము గౌడ్ , యాకుబ్ , బచల పద్మాచారి , యస్.కే. నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు .

## ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ మార్చి 31 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి, నేడు పదవి విరమణ పొందుతున్న డల్లు సింగ్ (ఎ ఎస్సై) శంకర్ (ఎ ఎస్సై) మారుతి (ఎ ఎస్సై) నారాయణ రెడ్డి (ఎ ఎస్సై) లను, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, జిల్లా పోలీసు కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

1986 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన బి.డల్లు సింగ్ ఎ ఎస్సై - 1419) సోన్,40 సంవత్సరాలు, 1990 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన జి.శంకర్ ,(ఎ ఎస్సై) - 408), లోకేశ్వరం,36 సంవత్సరాలు,1990 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన జెడ్. మారుతి (ఎ ఎస్సై - 2355) భైంసా రూరల్,37 సంవత్సరాలు, 1989 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన బి.నారాయణ రెడ్డి (ఎ ఎస్సై- 1658) లక్ష్మణ చందా,37 సంవత్సరాలు, వీరందరూ సుదీర్ఘ కాలం పాటు అంకితభావంతో సేవలు అందించి ఈరోజు పదవీ విరమణ చేశారు.

వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితి గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో మంచి ఆరోగ్యం, శాంతియుత జీవితం గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, ఏవో యూనుస్ అలీ, పోలీస్ ఆఫీసర్స్ అధ్యక్షులు విరాసత్ అలీ,సిబ్బంది ఉన్నారు.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

### - గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు:

### - ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:

### - రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.

నిర్మల్ మార్చి 31 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు.

ఏప్రిల్ 6న బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్నందున, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సమీక్షించారు.

ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను చూశారు. పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు సంబంధించి వివరాలను చర్చించారు.

ఆ తర్వాత దేవాలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా ఎంతో చారిత్రాత్మక ప్రశస్తి ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి బాసర పర్యటన సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు.

రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను



ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణకు గడువు పొడిగింపు

**ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు - ఏప్రిల్ 8 వరకు ఆన్‌లైన్ నమోదు గడువు**

**- ఎస్సీ యాక్షన్ ప్లాన్ పథకాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి**

ఖమ్మం, మార్చి 31( ప్రజా కలం న్యూస్)

షెడ్యూల్డ్ కులాల అభ్యర్థుల కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025–26 క్రింద బ్యాంకు లింకేజీతో ఆర్థిక మద్దతు, బ్యాంకు లింకేజీ లేని పథకాలను కల్పించేందుకు ఫేజ్–1, ఫేజ్–2లకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు గడువును ఏప్రిల్ 8 వరకు పొడిగించినట్లు ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు (tsobmms.cgg.gov.in) వెబ్ సైట్ ద్వారా ఏప్రిల్ 8 లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని, నమోదు చేసుకున్న దరఖాస్తుకు సంబంధిత పత్రాలను జతచేసి ఎంపీడీఓ/ మునిసిపల్ కార్యాలయంలో సమర్పించాలని, గడువు లోగా సమర్పించని దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోబడవని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల ఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సి కార్పొరేషన్ ఇడి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొండెక్కిన చికెన్ ధరలు

**- తక్కువ మార్జిన్ తో ఇబ్బంది పడుతున్న చికెన్ షాప్ యజమానులు - బందుకు పిలుపు**



ఖమ్మం మర్చి 31(ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి . అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యాపారులు . సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు , పనిచేసే వర్కర్లకు జీతాలు , కరెంట్ బిల్లు కట్టుకోవాలి . ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు రి.నెం. 57/2004 ) అధ్యక్షులు పార సత్యనారాయణ అన్నారు . తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నాము కావున చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో కోరారు . పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బందు కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం , మయూరి శ్రీను , భవాని రాము , మధుపాల్ రెడ్డి , మురళి , యాసిన్ , వాసు , ఉదయ్ , నరేష్ , శేషగిరిరావు , హన్మంతరావు , శేఖర్ , రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఉగాది సందర్భంగా విశ్వవిఖ్యాత జాతీయ పురస్కారం.

పాలేరు మార్చి 31( ప్రజా కలం న్యూస్) నేలకొండపల్లి మండలం పరిధిలోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి మంగళవారం రవీంద్రభారతిలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల



చారి చేతుల మీదుగా ఉగాది విశ్వవిఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారం ఘనంగా లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'మనం ఫౌండేషన్' దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసింది. తదనంతరం మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి శాలువా దివ్యమూర్తిని సన్మానించారు. సముద్రాల వేణుగోపాల చారి మాట్లాడుతూ, "గుగ్గిళ్ళ దివ్యమూర్తి వంటి ప్రతిభావంతులు సమాజానికి అత్యంత అవసరం. ఈ పురస్కారం, సన్మానం తనకు సంతోషాన్నిస్తున్నాయి" అని దివ్యమూర్తి పేర్కొన్నారు. ఇప్పటివరకు తనకు 73 అవార్డులు, 132 వేదికల్లో సన్మానాలు లభించాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం, కడపగాండ్ల చక్రవర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞ శర్మ, రిటైర్డ్ ×ూా అధికారి ముదిగొండ జయశంకర్ శర్మ, నారాయణరెడ్డి, మున్నంగి గోపిరెడ్డి, దీటి గోపాలకృష్ణయ్య, లతా రెడ్డి, సురభి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మతం పేరుతో దళితుల హక్కులపై జరుగుతున్న

## దాడులను ఖండిస్తున్నాం

**- సుప్రీంకోర్టు తక్షణమే తన తీర్పును పునస్సమీక్షించుకోవాలి**

**- బి ఎస్ పి.ఎంపీటీసీ బర్రె.ఉదయ్ కిరణ్ ...**

కంచికచర్ల. మార్చి ,31 ( ప్రజా కలం న్యూస్)

ఇటీవల భారతీయ అత్యుత్తమ న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు క్రైస్తవులుగా మారినటువంటి దళితుల మీద ఇచ్చినటువంటి తీర్పును ఒకసారి పునఃసమీక్షించుకోవాలని, ఈ తీర్పు అనేది రాజ్యాంగం అందిశీచినటువంటి మతస్వేచ్ఛపు హక్కులను పూర్తిగా కాలరాస్తుందని కంచికచర్ల స్థానిక ,ఎంపీటీసీ బర్రె. ఉదయ్ కిరణ్ అన్నారు. దీనిని ఉద్దేశించి ఆయన ఈరోజు ఒక పత్రికాప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచదేశాలలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్యం అని సంబరపడేటువంటి మన భారతదేశంలో దళితుల మీద నేటికి ఏదో ఒకమూల మతం పేరుతోనో లేక వారు తినే ఆహారం పేరు మీదనే లేదా వారియొక్క కులం పేరుమీద దాడులు జరుగుతూనే ఉన్నాయి అని, వివక్ష కొనసాగుతుంది అని అన్నారు. వీటికి చరమగీతం పాడాల్సిన ప్రభుత్వాలు, న్యాయస్థానాలు ఇంకా ఆజ్యం పోస్తున్నవి అని దీనికి ప్రత్యక్ష నిదర్శనమే ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అని అన్నారు. దళితులు భారతదేశంలో నేటికి ఇంకా వివక్షకు గురివుతున్నారు అని, వారు కేవలం మతం మారినంత మాత్రానా వివక్ష పోతుంది అని చెప్పడం అనేది కళ్లు కలిగినవారికి కనపడకుండా గంతలు కట్టడమే అని అన్నారు. వేల సవంత్సరాలుగా భారత దేశంలో అంటరాని తనానికి, వివక్షకు, వెలివేతకు, అణచివేతకు గురి అయినటువంటి



దళితులు ప్రస్తుతం పొందుతున్నటువంటి హక్కులు, రిజర్వేషన్స్ అనేవి సామాజిక కోణంలో చూడాలి తప్పా, మతం కోణంలో కాదు అని తెలిపారు. ఒకవేళ మతం మారితే వివక్ష పోతుంది అనేది ప్రభుత్వాల వాదన అయితే నేటికి ఎందుకు అని కేవలం దళిత క్రైస్తవులు మీద దాడులు జరుగుతున్నవో, కేవలం ఎందుకు వీరు మాత్రమే వివక్షకు గురి అవుతున్నారో సమాధానం చెప్పాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దళితులు ఏ మతాలలో వున్నప్పటికీ వారికి కలుగుతున్న టువంటి నొప్పి, దాడులు, వివక్ష ఒక్కటే అయినప్పుడు హక్కులు అనేది ఎందుకు వేరుగా ఉండాలో ఈ న్యాయస్థానాలు, ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని అన్నారు కేవలం దళితులను మాత్రమే ఈ సమాజానికి బూచిగా చూపించి వారిని సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా త్రొక్కివెయ్యడానికి, అణచివేయడానికి ప్రభుత్వాలు అన్నియు కలిసి ఒక నిశ్శబ్ద హింసని ప్రేరేపిస్తున్నారని అని అన్నారు. కావునా ప్రభుత్వాలు ఇప్పటికీ అయినా కన్స్టిట్యూషన్ ఆర్డర్ 1950 రద్దు చెయ్యాలని లేదా సవరించి దళితుల హక్కుల కాపాడాలని ఉదయ్ తెలిపారు. కే.జీ, బాలకృష్ణన్ కమిషన్ యొక్క రిపోర్టును బహిర్గతం చేసి, సుప్రీం కోర్టు ప్రజల యొక్క మతస్వేచ్ఛను కాపాడాలని, రక్షించాలని కోరారు. ఇలాంటి వివక్షాపూరిత దొరుణుల ద్వారా ప్రజల మధ్య అంతర్గత వైరుధ్యాలు వచ్చే ప్రమాదం ఉన్నది అని ఆయన హెచ్చరించారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం మర్చి 31( ప్రజాకలం న్యూస్ ) వైరా మండలం గ్రీన్ ఫీల్డ్ హైవే నుఎన్ హెచ్ ఏఐ ప్రాజెక్టు మేనేజర్ దివ్య తో కలిసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. త్వరలో గ్రీన్ ఫీల్డ్ హైవేప్రారంభమవుతున్న నేపథ్యంలో సోమవరం గ్రామం నుంచి వైరా పట్టణం రింగ్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. వైరా రింగ్ రోడ్ సెంటర్ నందు రోడ్డు ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగాఉండాలని,వాహనదారులు సీట్ బెల్ట్ ,హెల్మెట్లు ధరించాలని,మైనర్లకు వాహనాలుఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో వైరా ఏసీపీ సారంగపాణి, సిఐ వెంకటప్రసాద్, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు అదనపు ఎస్పీ నుండి ఎస్పీగా పదోన్నతి



ప్రజా కలం ప్రతినిధి మెదక్ 31 మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ కు ఎస్పీగా పదోన్నతి లభించింది మార్చ్ 31వ తేదీన పదోన్నతి పొంది పదవి విరమణ తీసుకున్నారు ఒక్కరోజు ఎస్పీగా పదవి విరమణ పొందారు వీరు మెదక్ జిల్లాలో అదనపు ఎస్పీగా పనిచేస్తున్న సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేలా కృషిచేసి జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు పదవి విరమణ సందర్భంగా పోలీసు అధికారులు ఇతర శాఖల అధికారులు శాలువాలతో సన్మానాలు చేస్తూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు

## హనుమాన్ యాత్ర సర్వం సిద్ధం-సీపీ సజ్జనార్

### మూడు వేల సిబ్బందితో భద్రత,ఏర్పాట్లు పరిశీలన మార్గాన్ని పరిశీలించిన సీపీ

**హైదరాబాద్, మార్చి 31 (ప్రజాకలం) :**

హైదరాబాద్ నగరంలో ఏప్రిల్ 2న జరగనున్న శ్రీ హనుమాన్ జయంతి,శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర అత్యంత ప్రశాంతంగా, దిగ్విజయంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. శోభ యాత్ర పై కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ అధ్యక్షతన వివిధ ప్రభుత్వ శాఖలు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

3,000 మందితో భారీ బందోబస్తు

శ్రీరామనవమి శోభాయాత్రను విజయవంతంగా పూర్తి చేసినట్లే, హనుమాన్ యాత్రను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధాన యాత్రలో సుమారు 168 ఉప యాత్రలు కలవనున్న నేపథ్యంలో 3,000 మంది పోలీసులతో పాటు అదనపు సాయుధ బలగాలు, టాస్క్ ఫోర్స్ బృందాలను కీలక ప్రాంతాల్లో మోహరిస్తున్నట్లు వెల్లడించారు. యాత్ర నిర్వహణలో వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి, అధిక





సంఖ్యలో రోప్ పార్టీ సభ్యులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఫ్లైఓవర్లు, రైల్వే బ్రిడ్జిల దృష్ట్యా విగ్రహాల ఎత్తు విషయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. శోభా యాత్రలో కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి కోరారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో శోభ యాత్ర మార్గ పరిశీలన : సమావేశం అనంతరం సీపీ సజ్జనార్ గౌలిగూడ రామమందిరాన్ని దర్శించుకున్నారు. అక్కడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర సాగే యాత్ర మార్గాన్ని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు పనులు సాగుతున్న ప్రాంతాల్లో యాత్రకు ఇబ్బంది లేకుండా దారి మల్లిస్టా మన్నారు.?ఈ కార్యక్రమంలో అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డెవిస్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, సైబరాబాద్ డీసీపీ సుధీంద్ర, మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహామూర్తి, బజరంగ్ దళ్ కన్వీనర్ శ్రీకాంత్, వివిధ హిందూ సంస్థల ప్రతినిధులు జోనల్ డీసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ

**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**

**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, గ్రామసభ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం**


ఖమ్మం, మార్చి 31( ప్రజా కలం న్యూస్)

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డుసభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ, ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలని అన్నారు.

జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి




15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు.

గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు.

గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ,వార్డు సభలలో ప్రజలకు వివరించా లని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. పట్టణాలలో జరిగే సభలకు స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మ్యాన్ కాదు.. రోల్డ్ గోల్డ్ మ్యాన్..



హైదరాబాద్ : తెలంగాణ గోల్డ్ మ్యాన్.. ఫేక్ అని ఐటీ అధికారులు తేల్చారు. ఒంటిపై కిలోల కొద్ది బంగారు ఆభరణాలను వేసుకుని తిరుగుతున్న బంగారు బాబు.. నకిలీ బంగారు బాబు అని తేల్చారు. ఇటీవల ఢిల్లీలో అతడి బంగారాన్ని సీజ్ చేసుకున్న ఐటీ అధికారులు.. అది నిజమైన బంగారం కాదని గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఇన్ని రోజులు బంగారు ఆభరణాలతో తిరిగిన ఆ గోల్డ్ బాబు కాస్తా రోల్డ్ గోల్డ్ బాబు కావడం ఇప్పుడు పెను సంచలనంగా మారిందఇటీవల ఐటీ అధికారులకు చిక్కిన తెలంగాణ గోల్డ్ మ్యాన్ కొండ విజయ్ కుమార్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం రేపుతోంది. విజయ్ కుమార్ ధరించింది అంతా నిజమైన బంగారం కాదని.. నకిలీ గోల్డ్‌తో అతడు అందర్నీ మాయ చేస్తున్నాడని ఐటీ అధికారులు గుర్తించారు. విజయ్ కుమార్ సోషల్ మీడియా పోస్టులు, యూట్యూబ్ ఇంటర్వ్యూలను పరిగణలోకి తీసుకుని రంగంలోకి దిగిన ఐటీ అధికారులకు అంతా నకిలీ అని తేల్చారు. దీంతో ఆ గోల్డ్ మ్యాన్ వ్యవహారం అందరికీ తెలిసింది.హైదరాబాద్‌లో భారీ బంగారు ఆభరణాలు ధరించి.. మీడియా, సోషల్ మీడియా, నిజ జీవితంలో పెను సంచలనం రేపిన గోల్డ్ మ్యాన్ సూర్య భాయ్ అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అత్తాపూర్ ప్రాంతానికి చెందిన పల్లపు సురేష్ కుమార్ అలియాస్ సూర్య భాయ్.. ధరించేది నిజమైన బంగారం కాదని.. అది అంతా నకిలీ అని ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు తేల్చారు. ఇటీవల అతడిని అడ్డుకున్న ఐటీ అధికారులు.. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అతడి ఒంటిపై ధరించిన నగలను సీజ్ చేసి విచారణ చేపట్టగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది.తెలంగాణ హాకీ సంఘం అధ్యక్షుడిగా ఉన్న కొండ విజయ్‌కుమార్‌ను ఢిల్లీ ఎయిర్‌పోర్టులో అడ్డుకున్న ఐటీ అధికారులు 12 గంటల సుదీర్ఘ విచారణ తర్వాత అతడు ధరించిన 1.4 కిలోల బంగారాన్ని సీజ్ చేసి విచారణ చేపట్టారు. ఆయన ఆర్థిక మూలాలకు సంబంధించిన వివరాలను ఐటీ అధికారులు ఆరా తీశారు. ఆ నగలను విచారణ చేసిన అధికారులు పరీక్షించగా అవి ఫేక్ అని తెలిసి ఆశ్చర్యానికి గురయ్యారు.గోల్డ్ మ్యాన్ విజయ్ కుమార్ వద్ద ఉన్న సుమారు 32 రకాల భారీ బరువైన ఆభరణాల్లో ఎక్కువ భాగం రాగితో చేసి రోడియం పూత పూసినవేనని తేల్చారు. తన వద్ద ఉన్న ఆభరణాల విలువ సుమారు రూ.1 కోటి ఉంటుందని అతను చెప్పినా.. మార్కెట్ ధర ప్రకారం అది కేవలం రూ. 3 లక్షలే అని ఐటీ అధికారులు నిర్ధారించారు. ఆ నగలు తొందరగా రంగు వెలిసిపోవడంతోపాటు.. అవి కొత్త ఆభరణాలు అన్నట్లుగా ప్రజలను నమ్మించేవాడని ఐటీ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది.ఇక బంగారు బాబు విజయ్ కుమార్.. లైఫ్ స్టైల్ చూస్తే కోటీశ్వరుడిలా అనిపించినా.. అతని ఆర్థిక పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉందని ఈ సంఘటన ద్వారా వెల్లడైంది. 2022-23 లోనే కేవలం రూ. 4.9 లక్షల ఆదాయాన్ని మాత్రమే అతడు చూపించాడని తేల్చారు. గత 6 ఏళ్లుగా అతడు ఐటీ రిటర్నులే దాఖలు చేయలేదని ఐటీ అధికారులు తెలిపారు. అతడి పేరు మీద గానీ.. భార్య పేరు మీద గానీ ఎలాంటి స్థిరాస్తులు లేవని గుర్తించారు. నెలకు రూ.20 వేల అద్దె ఇంట్లోనే అతడు నివసిస్తున్నాడని వెల్లడించారు. భూ వివాదాల్లో వచ్చే కమిషన్లతోనే అతడి వద్ద ఉన్న మహీంద్రా థార్.. ఎండీవర్ వంటి లగ్జరీ కార్లను కొనుగోలు చేసినట్లు తేల్చారు.

# నక్సల్స్ రహిత రాష్ట్రంగా ఏపీ

విజయవాడ : మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణ రావు సహా తొమ్మిది మంది ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నక్సల్స్ రహిత రాష్ట్రంగా మారిందని డీజీపీ ప్రకటించింది. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధ డంప్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.మావోయిస్టు పార్టీలో అత్యంత కీలక నేత, ఏవోబీ ) స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చెల్లూరి నారాయణరావు అలియాస్ సోమన్న పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు పలువురు డివిజినల్, ఏరియా కమిటీ సభ్యులు కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా వెల్లడించారు. ఈ సందర్భంగా వారి నుంచి భారీ ఆయుధ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మారుమూల గ్రామాలకు కూడా చేరుతుండటం, ప్రస్తుతం పరిస్థితుల్లో చాలా మార్పు రావడంతో ఉద్యమ ఉనికి తగ్గుతోందని, అందుకే సాయుధ పోరాటాన్ని వీడి లొంగిపోయినట్లు సోమన్న వివరించారు.శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలానికి చెందిన నారాయణరావు దాదాపు 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. 1989లో పీపుల్స్ వార్ గ్రూప్‌లో చేరిన ఆయన, క్రమంగా పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ మిలిటరీ ఆపరేషన్లలో ఆరితేరిన నేతగా గుర్తింపు పొందాడు. గత ఏడాది అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కీలక నేతలు గాజర్ల రవి, అరుణ మరణించిన తర్వాత, ఏవోబీ బాధ్యతల్ని సోమన్న చేపట్టారు. ఆయనపై ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశాలో పలు కేసులు నమోదయ్యాయి. ఏపీ ప్రభుత్వం భారీ రివార్డును కూడా ప్రకటించింది.ఉద్దానం ప్రాంతం నుంచి వచ్చిన సోమన్న లొంగుబాటుతో మావోయిస్టు పార్టీకి పెద్ద దిక్కు కోల్పోయినట్లయింది. గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు పరిస్థితులు మారాయని, ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలు వెళ్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. సాయుధ పోరాటం ద్వారా సాధించేదేమీ లేదని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ లొంగుబాటు ఏవోబీ ప్రాంతంలో మావోయిస్ట్ కార్యకలాపాలకు గట్టి విఘాతంగా మారుతుందని భద్రతా దళాలు భావిస్తున్నాయి.

### ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి

# హైకోర్టులో ఎదురుదెబ్బ

విజయవాడ : రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు వ్యవహారంలో వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసుపై ఆయన దాఖలు చేసిన మూడు కీలక పిటిషన్లను విచారించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, వాటికి విచారణార్హత లేదని స్పష్టం చేస్తూ కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మాజీ ఎమ్మెల్యే ఆర్కే కోరారు.అంతేకాకుండా, ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గతంలో మంజూరైన బెయిల్‌ను రద్దు చేయాలని, ప్రస్తుతం ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణను ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు బదిలీ చేయాలని ఆళ్ల రామకృష్ణారెడ్డి తన వ్యాజ్యాల్లో పేర్కొన్నారు. ఈ వాదనలతో ఏకీభవించని ఏపీ హైకోర్టు ఆయన అభ్యర్థనలను తోసిపుచ్చింది.అమరావతి రాజధాని ప్రాంతంలో ప్రతిపాదించిన ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ విషయంలో గత ప్రభుత్వ హయాంలో (వైఎస్సార్‌సీపీ) సీఐడీ ఈ కేసును నమోదు చేసింది. ఈ కేసులోని ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి.అలైన్‌మెంట్ మార్పు: అమరావతి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా నిర్మించాలనుకున్న 97 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను, అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ తమకు కావాల్సిన వారికి, హెరిటేజ్ ఫుడ్స్ వంటి సంస్థలకు లబ్ధి చేకూర్చేలా మార్చారని ప్రధాన ఆరోపణ. క్విడ్ ప్రో కో ఆరోపణలు: రోడ్డు అలైన్‌మెంట్ మార్చడం వల్ల కొన్ని భూముల విలువ విపరీతంగా పెరిగిందని, దీని వెనుక భారీఅవినీతి జరిగిందని అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆరోపించింది.

నిందితులు: ఈ కేసులో ప్రధానంగా చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణ , నారా లోకేశ్, రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు, ఇతరులపై ఎఫ్.ఐ.ఆర్ నమోదైంది.ఈ కేసులో చంద్రబాబుకు కోర్టు బెయిల్ ఇచ్చింది. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఈ కేసుల విచారణ కొనసాగుతుండగా మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.

# యుద్ధం నష్టం 28 వేల కోట్లు



న్యూయార్క్ : అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కేవలం వ్యూహాత్మకంగానే కాకుండా ఆర్థిక పరంగా కూడా భారీ నష్టాలను మిగుల్చుతున్నాయి. ప్రముఖ పత్రిక ది వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం కేవలం 21 రోజుల్లోనే అమెరికా సైనిక ఆస్తులకు 1.4 బిలియన్ నుండి 2.9 బిలియన్ డాలర్ల వరకు నష్టం సంభవించినట్లు అంచనా.ఈ ఘర్షణలో అత్యాధునిక యుద్ధ విమానాల నష్టం అమెరికాకు పెద్ద దెబ్బగా మారింది. ఒక ఘటనలో మిత్రదేశం కువైట్‌కు చెందిన విమానం పొరపాటున అమెరికాకు చెందిన ఈ-15ఇ జెట్‌లను కూల్చివేయడం గమనార్హం. అదేవిధంగా అత్యాధునిక ఈ-35ం లైట్నింగ్ ఎఎ కూడా అత్యవసర ల్యాండింగ్‌కు దిగాల్సి రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. విమానాలకే కాకుండా ఇంధన సరఫరా వ్యవస్థ కూడా తీవ్రంగా దెబ్బతింది. ఐఅ-135 స్ట్రాటోట్యాంకర్‌లపై జరిగిన దాడుల్లో సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అదనంగా రీపర్ డ్రోన్‌లు కూడా భారీగా నాశనమయ్యాయి. ఒక్కో డ్రోన్ విలువ మిలియన్ల డాలర్లలో ఉండటంతో ఈ నష్టం మరింత పెరిగింది.రాడార్ వ్యవస్థలు కూడా ఈ దాడుల ప్రభావాన్ని తప్పించుకోలేకపోయాయి. జోర్డాన్, ఖతార్ ప్రాంతాల్లో ఉన్న కీలక రక్షణ వ్యవస్థలు దెబ్బతినడంతో అమెరికా నిఘా సామర్థ్యంపై ప్రభావం పడింది. ఇదే సమయంలో సముద్రంలో కూడా సమస్యలు ఎదురయ్యాయి. యూఎస్ నేవీకి చెందిన యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ విమాన వాహక నౌకలో అగ్నిప్రమాదం సంభవించడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో పెంటాగన్ అదనంగా 200 బిలియన్ డాలర్ల నిధులను కోరుతున్నట్లు సమాచారం. పూర్తి స్థాయి భూయుద్ధం ప్రారంభం కాకముందే ఈ స్థాయి నష్టం సంభవించడం ప్రపంచ భద్రతపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది.

# చందాపురం గ్రామంలో ఫుడ్ పాయిజన్

విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం చందాపురం గ్రామంలో ఫుడ్ పాయిజన్ జరిగింది. గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భోజనం చేసిన పలువురు గ్రామస్థులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారు. ఈ ఘటనలో సుమారు 50 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు లోనైనట్లు తెలుస్తోంది. బాధితులను వెంటనే సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. శ్రీరామనవమి పండుగ పురస్కరించుకుని గ్రామ కమిటీ శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భక్తుల కోసం భోజనాలు, టిఫిన్లు ఏర్పాటు చేసింది. అయితే, రాత్రి ఇక్కడ భోజనం చేసిన వారు, టిఫిన్లు తిన్నవారు ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. బాధితులకు వాంతులు, విరోచనాలు వంటి లక్షణాలు కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ వార్త తెలిసిన వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగి ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఫుడ్ పాయిజన్ కు ఖచ్చితమైన కారణాలు ఏంటో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.ఇటీవల రాజమండ్రిలో జరిగిన కల్తీ పాల ఘటనతో పలువురు ప్రాణాలు కోల్పోవడంతో ప్రభుత్వ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఫుడ్ పాయిజన్‌కు కారణమైన వంట సరుకుల శాంపిల్స్ ను అధికారులు ఇప్పటికే సేకరించారు.

ఈ శాంపిల్స్ ను పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపనున్నారు. ల్యాబ్ నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. శ్రీరామనవమి వేడుకల్లో అన్నదానం ఫుడ్ పాయిజన్‌కు దారితీయడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు

# అంతిమ దశకు చేరుకున్న ఆపరేషన్ కగార్

హైదరాబాద్ : ఆపరేషన్ కగార్ అనేది ఛత్తీస్ స్గడ్, తెలంగాణ, ఓరిస్సా వంటి నక్సల్స్ ప్రభావీత ప్రాంతాల్లో మావోయిస్టులను ఎరివేసేందుకు భారత భద్రత దళాలు చేపట్టి అత్యంత వ్యతిరేక ఆపరేషన్ మావోయిస్టు పార్టీ నిర్వీర్యం చేయాలనే సంకల్పానికి పూనుకుంది.మావోయిస్టు అగ్రనాయకత్వాన్ని అంతమొందించడం, వారి హింసాత్మక సిద్ధాంతాన్ని చిన్నభిన్నం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ ఆరంభమైంది. ఛత్తీస్ ఘడ్ లో బస్తర్ ప్రాంతం తెలంగాణ సరిహద్దుల్లోని దండకారణంలో పది, 15,000 మందికి పైగా సిఆర్పి, బిఎస్ఎఫ్ ఐటిబిపి బలగాలను రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కుంబింగ్ నిర్వహించారు. ఈ కుంబింగ్ లో ఎదురు కాల్పులు జరగగా ఇటు పలువురు మావోయిస్టు, పోలీసులు మరణించడం జరిగింది. 2025 లో ప్రారంభమైన కగార్ మార్చ్ 31 2026 నాటికి ముగుస్తారు.ఇప్పటికే 140 మందికి పైగా మావోయిస్టు మృతి చెందారు. దేవ్ జీ, మల్ల రాజిరెడ్డి, వంటి అగ్రనేతలు లొంగిపోవడం, ఎన్కౌంటర్లో మరణించడం వంటివి ఈ ఆపరేషన్ లోని ప్రధాన విజయాలు.అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికాలను ఉపయోగిస్తూ అటవీ ప్రాంతాల్లో మందు పాత్రను నిర్వీర్యం చేస్తూ మావోయిస్టు కదలికను పూర్తిగా అడ్డుకోవడం జరిగింది. ఈ ఆపరేషన్లు చతిస్గడ్ ప్రాంతాలైన కర్రెగుటల్లో మావోయిస్టులు కంచుకోటలోకీ చొరబడి దెబ్బతీసి వారి వ్యవస్థను ముగించే దిశగా కీలక పాత్ర మూడు రాష్ట్రాల పోలీస్ యంత్రాంగం చేపట్టింది.కర్రెగుట్ట ప్రాంతాలను ముట్టడించిన పోలీసు బలగాలు వారి స్థావరాలను సైతం ధ్వంసం చేశారు. దీంతో కొందరు ఎదురు కాల్పుల్లో మృత్యువాత పడగా మరికొందరు తలదాచుకునేందుకు స్థావరాలు లేక లొంగిపోయ్యారు.

ఇప్పటికే ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ రామ్నాథ్ కేకన్ ఎదుట దళకమాండర్లు, సభ్యులు వందల సంఖ్యలో ఆయుధాల తో పాటు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. మరి కొంతమంది అగ్ర నేతలు ఆయుధాలతో ప్రభుత్వానికి లొంగిపోయారు. రేపటితో ముగియనున్న ఆపరేషన్ కగార్ ఆఖరి తేదీని కేంద్రం ప్రభుత్వం విజయం సాధించినట్టే భావించవచ్చు. ఇంకా కొంతమంది ప్రాణభీతితో అక్కడక్కడ అటవీ ప్రాంతాలలోని గొంతుకోయగూడాలలో తలదాచుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. మేరకు. పోలీసు బలగాలు వారిని కూడా ఎరివేసే పనిలో ఉన్నట్లు సమాచారం. మొత్తానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మావోయిస్టులపై బలమైన వేటుగా పడి అంతముందే దశకు చేరినట్లే అనుకోవచ్చు. చతిస్గడ్ రాష్ట్రానికి ఆనుకొని ఉన్న వెంకటాపురం వాజేడు అడవులలో రైతులు వంట చెరుకు కోసం వెళ్ళిన క్రమంలో పోలీసుల అంతమొందించడానికి అమర్చిన క్లోమోర్ మైన్స్ ఐడిలు పేలి సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి ఈ యుద్ధం ఇంకా ఎన్ని నాలుగు అని ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులు ఆందోళన చెందిన పరిస్థితి అయితే నెలకొంది.

# డీప్ ఫ్రిజ్‌లో డెడ్‌బాడీ..

## ప్రియురాలిని పిలిచి ముక్కలుగా నరికిన నేవీ ఉద్యోగి

విశాఖపట్టణం : విశాఖపట్నంలోని ఎల్.వి.నగర్‌లో అత్యంత కిరాతకమైన ఘటన వెలుగుచూసింది. భార్య లేని సమయంలో తన ఇంటికి పిలిచి మరీ ప్రియురాలిని ఓ నేవీ ఉద్యోగి దారుణంగా హత్య చేశాడు. తరువాత తానే పోలీస్ స్టేషన్ కు వెళ్లి స్వయంగా లొంగిపోవడం విశాఖపట్నంలో కలకలం రేపింది. మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికినట్లు నిందితుడు చెప్పడంతో పోలీసులు షాకయ్యారుఈ దారుణానికి పాల్పడిన నిందితుడు విజయనగరం జిల్లా రాజాంకు చెందిన చింతాడ రవీంద్ర (35). ఇతడు ఇండియన్ నేవీలో టెక్నీషియన్‌గా పనిచేస్తూ, విశాఖలోని ఒక అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్నాడు. నెల రోజుల కిందట రవీంద్ర భార్య పుట్టింటికి వెళ్లడంతో, ఇంట్లో ఒంటరిగా ఉంటున్న రవీంద్ర తన స్నేహితురాల్ని ఇంటికి పిలిచి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.

అసలేం జరిగిందంటే..

పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖకు చెందిన మౌనిక (29) అనే యువతితో రవీంద్రకు గతంలోనే పరిచయం ఉంది. కొన్ని రోజుల కిందట రవీంద్ర భార్య పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి మౌనికను తన ఫ్లాట్‌కు పిలిపించుకున్న రవీంద్ర, అక్కడ ఆమెతో గొడవ పడ్డాడు. ఆ తర్వాత ఆమెను అత్యంత అమానుషంగా హత్యచేశాడు. అంతటితో ఆగకుండా యువతి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికాడు. ఆ శరీర భాగాలను రెండు మూటల్లో కట్టి ఫ్రిజ్‌లో దాచిపెట్టాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇంట్లో రక్తాన్ని శుభ్రం చేయడం కోసం ఆన్‌లైన్‌లో క్లీనింగ్ సామాన్లు ఆర్డర్ పెట్టినట్లు గుర్తించారు.హత్య చేసిన తరువాత నిందితుడు రవీంద్ర స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోవడంతో ఈ విషయం బయటపడింది. పోలీసులు అతడిని ఫ్లాట్‌కు తీసుకెళ్లి తనిఖీ చేయగా, ఫ్రిజ్‌లో ఉన్న యువతి శరీర భాగాలు లభ్యమయ్యాయి. మృతదేహానికి సంబంధించిన తలను పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తించారు.ఆ యువతి తనను డబ్బుల కోసం వేధించిందని, ఆ టార్చర్ భరించలేకే ఆమెను హత్య చేశానని పోలీసుల విచారణలో నిందితుడు అంగీకరించాడు. పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. వీరి మధ్య వివాహేతర సంబంధం ఉందా ? లైంగిక వేధింపులు లాంటివి జరిగాయా అనే కోణంలోనూ పోలీసులు ఫోకస్ చేశారు.ప్రియురాలిని హత్య చేసేందుకు ముందుగానే రవీంద్ర ప్లాన్ చేసుకున్నట్టు పోలీసులు గుర్తించారు. అందుకోసం ఆన్లైన్లో కత్తి, క్లీనింగ్ సామాగ్రిని ఆర్డర్ చేసి పెట్టుకున్నట్టు గుర్తించారు. అయితే అనుకున్న ప్రకారమే భార్య పుట్టింటికి వెళ్లిన తర్వాత ఆదివారం12:30- 1:00 మధ్యలో ప్రియురాలు మౌనికను రవీంద్ర ఇంటికి తీసుకొచ్చాడు. ఆ తర్వాత ఇద్దరి మధ్య వాగ్వాదం చెలరేగింది. ఈ క్రమంలోనే మౌనికకు ఊపిరాడకుండా చేసి హత్య చేశాడు రవీంద్ర. ఆ తర్వాత ఆనవాళ్లు లేకుండా చేయాలని ఆమె శరీర భాగాలను తల, రెండు చేతులు, మొండెం, నడుము, కాళ్లు ఇలా మొత్తం ఐదు ముక్కలుగా వేరు చేసినట్టు పోలీసులు గుర్తించారు. మొండెం భాగాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టి, నడుము రెండు కాళ్ల భాగాన్ని సూట్ కేసులో పెట్టినట్టు గుర్తించారు.

అయితే ఇంట్లో తల భాగం కనిపించకపోవడంతో ఆరా తీయగా.. తల చేతులు మూటగట్టి అడవివరం ప్రాంతంలో దహనం చేసినట్టు నిందితుడు తెలిపినట్టు పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ హత్య చేసిన తర్వాత రవీంద్ర తన స్నేహితుడు సందీప్‌కి సమాచారం ఇచ్చాడని.. దీంతో అప్రమత్తమైన స్నేహితుడు రవీంద్ర భార్యతో పాటు సోదరులకు సమాచారం ఇచ్చినట్టు పోలీసుగు గుర్తించారు. ఇక విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రవీంద్రను అరెస్ట్ చేశారు.అయితే 2020 నుంచే మౌనికతో రవీంద్రకు పరిచయం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.

# రెండు చోట్ల విజయ్ పోటీ

చెన్నై : నటుడు విజయ్ తమిళగ వెట్రి కలగం పేరుతో పార్టీని పెట్టారు.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో కలిసి పోటీ చేస్తారని చాలామంది భావించారు. బీజేపీ కూడా విజయ్ కోసం తీవ్రంగా ప్రయత్నించింది. విజయ్ మాత్రం తాను ఏ పార్టీతో కలిసేది లేదని ఒంటరిగాని పోటీ చేస్తానని తేల్చి చెప్పారు. పుదుచ్చేరిలో కూడా సింగల్ గానే బరిలో ఉంటూ 30 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు విజయ్. తాజాగా తమిళ నాడులోని 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే సారి అభ్యర్థులను ప్రకటించారు. అయితే విజయ్ తాను రెండు చోట్ల పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ రెండు నియోజకవర్గాలు ఏంటి అన్నది కూడా జాబితాలో పేర్కొన్నారు.

తిరుచ్చి ఈస్ట్ నియోజక వర్గం..

తిరుచ్చి ఈస్ట్ నియోజక వర్గంలో క్రిస్టియన్ ఓటర్లు అధికంగా ఉండడం.. అలాగే వెల్లాలర్ సామాజికవర్గం ఓట్లు అధికంగా ఉండటం ప్లస్ గా మారింది. విజయ్ కూడా అదే సామాజికవర్గం కావడం క్రిస్టియన్ కన్వెర్టడ్ , ఎస్సీ ఓట్లు అధికంగా ఉండడంతో ఇక్కడ పోటీకి మొగ్గు చూపారు. ఈ నియోజకవర్గం లో డీఎంకే , ఎడిఎంకె అభ్యర్థులతో పోటీపడనున్న టీవీకే విజయ్ గెలుపు పై గట్టి ధీమాలో ఉన్నారు. స్థానికంగా ఉన్న డీఎంకే ఎమ్మెల్యే ఇరుదయరాజ్ క్రిస్టియన్ మిషనరీ నడుపుతున్న బలమైన నేత.. టీవీకే విజయ్ కి డీఎంకే గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉన్నా.. గెలుపు మాత్రం మాదే అంటున్నాయి టివికే వర్గాలు. పైగా దక్షిణ తమిళనాడులో ప్రభావం చూపే అవకాశం కూడా ఉంది అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

పెరంబూరు నియోజకవర్గం..

చెన్నై సిటీలో ఉన్న పదహారు నియోజకవర్గాలలో ముఖ్యమైన నియోజకవర్గం ఇది. క్రిస్టియన్ ఓట్లు , ఎస్సి ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గం.. ఈ నియోజకవర్గం లో అన్నాడిఎంకె పోటీలో లేదు.. కూటమిలో ఉన్న పీఎంకే కి కేటాయించారు. డీఎంకే, టీవీకే విజయ్ మధ్యనే పోటీ. ముందు నుంచి విజయ్ పెరంబుర్ నుంచి పోటీ చేస్తారని చర్చ జరుగుతుండగా అన్నాడీఎంకే ఉదేశపూర్వకంగానే అక్కడ తమ పార్టీ అభ్యర్థి కాకుండా మిత్ర పక్షానికి సీటును కేటాయించిందని చర్చ జరుగుతుంది. అన్నాడీఎంకే విజయ్ ని కూటమిలోకి రావాలని ఆహ్వానించింది. అయితే, విజయ్ అందుకు ఒప్పుకోలేదు. రేపటి అవసరాల కోసం విజయ్ తో అన్నాడీఎంకె రహస్య ఒప్పందాలను కుదుర్చుకుందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి..

నామినేషన్ వేసిన స్టాలిన్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, టీవీకే అధ్యక్షుడు విజయ్ నామినేషన్లు దాఖలు చేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్ వరుసగా మూడుసార్లు కొళత్తూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన ఈసారి కూడా అక్కడి నుంచే బరిలోకి దిగుతున్నారు.నామినేషన్ పత్రాలను సమర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఢిల్లీకి వ్యతిరేకంగా తమిళనాడు పోరాడుతోందని అన్నారు. ఈసారి గొప్ప విజయాన్ని అందుకోబోతున్నామని కార్యకర్తలను, అభిమానులను ఉద్దేశించి అన్నారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. పెరంబూరు, తూర్పు తిరుచ్చి నుంచి బరిలోకి దిగుతున్న విజయ్, తాజాగా పెరంబూరు నుంచి నామినేషన్ దాఖలు చేశారు.

# రాజధాని మార్పు సాధ్యం కాదా...



గుంటూరు : రాజధానికి చట్టబద్ధత కల్పించేందుకు తీర్మానం చేసింది ఏపీ అసంబ్లీ. కేంద్రం కూడా విభజన చట్టంలో పెట్టేస్తుంది. అంత వరకూ బాగానే ఉంది. కానీ జగన్ సీఎం అయితే రాజధానిని మార్చలేరన్న ప్రచారం మాత్రం అవాస్తవం. మన దేశంలో అమలు చేసినవే చట్టాలు. అమలు చేయకూడదనుకుంటే..దాని కోసం పాలకులు ఎన్నో మార్గాలు వెదుకుతారు. రాజధాని విషయంలో చట్టబద్ధత ఉంటే ఇక మార్పు అసాధ్యం అనుకోవడం అమాయకత్వమే అవుతుంది. వ్యవస్థలను ఎలా వాడుకోవాలో, చట్టాల్లోని లొసుగులను ఎలా వెతకాలో తెలిసిన పాలకులకు ఏదీ అసాధ్యం కాదు. విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చినంత మాత్రాన అది శాశ్వతం అయిపోదు. చట్టాలు అనేవి పాలనను క్రమబద్ధం చేయడానికి ఉంటాయి కానీ, పాలకుల పట్టుదలను అడ్డుకోలేవు. గతంలో మూడు రాజధానులు అనే ప్రతిపాదన తెచ్చినప్పుడు, అమరావతిని తీసేస్తున్నామని వారు ఎక్కడా చెప్పలేదు. కానీ, అభివృద్ధిని ఆపేయడం ద్వారా, నిధులను మళ్లించడం ద్వారా ఆ ప్రాంతాన్ని ఒక ఎడారిగా మార్చగలిగారు. అంటే, చట్టాన్ని మార్చకపోయినా, దాని ప్రాధాన్యతను తగ్గించే నిర్వీర్య ప్రక్రియ రాజకీయంగా చాలా సులభం. ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అక్కడే అధికారం ఉంటుందనేది జగన్ చెప్పేమాట. విశాఖలోని రుషికొండపై నిర్మించిన భవనాలు కేవలం గెస్ట్ హౌస్‌లు మాత్రమే కావు, అవి ఒక సమాంతర సచివాలయానికి పునాదులు. చట్టం ప్రకారం రాజధాని అమరావతిలోనే ఉన్నా, క్యాంప్ ఆఫీస్ పేరుతో పాలకుడు విశాఖ నుంచే చక్రం తిప్పవచ్చు. జగన్ అమరావతిని రాజధానిగా కొనసాగిస్తానని ప్రకటన చేసి.. సీఎంకాగానే రాజధాని నిర్మాణానికి అవసరమైన రూ. 50 వేల కోట్ల ప్రాజెక్టను అర్ధాంతరంగా ఆపేయడం, అంతర్జాతీయ సంస్థలైన వరల్డ్ బ్యాంక్ వంటి వాటిని వెనక్కి వెళ్లేలా చేశారు. తర్వాత సీఎం అయినా ఇలా చేయరన్న గ్యారంటీలేదు. రాజధాని అంటే కేవలం భవనాలు కాదు, అది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ. ఐటీ కంపెనీలు, మౌలిక సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలు అన్నీ నమ్మకం మీద ఆధారపడి వస్తాయి. పాలకుడు మారినప్పుడల్లా రాజధాని మారుతుందన్న భయం ఉంటే ఏ పెట్టుబడిదారుడూ ఏపీ వైపు చూడడు. యువతకు ఉజ్వల భవిష్యత్తు కావాలంటే నిలకడైన పాలన, రాజధాని పట్ల స్పష్టమైన విజన్ ఉన్న నాయకత్వం అవసరం. గందరగోళం సృష్టించే ధోరణి ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే, చట్టం ఉన్నా లేకపోయినా అభివృద్ధి కుంటుపడుతుంది. అమరావతిని ఎవరూ మార్చలేరు అనే ధీమా మంచిదే. కానీ మార్చబోము .. అమరావతిని అభివృద్ధి చేస్తామని వైసీపీ ఇప్పటికీ ప్రకటించలేదు. ప్రకటించినా నమ్మే పరిస్థితుల్లో జనం లేరు. రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలను వాడుకుని, వ్యవస్థలను మేనేజ్ చేసి, ఒక ప్రాంతాన్ని పనికిరాకుండా చేసే శక్తి అధికారంలో ఉన్న వారికి ఉంటుంది. ఆ పని గతంలో జగన్ చేశారు. వస్తే మళ్లీ చేస్తారు. రాజధాని మనుగడ అనేది కేవలం చట్టం మీద కాదు, ఆ చట్టాన్ని అమలు చేసే వ్యక్తి ఉద్దేశం మీద ఆధారపడి ఉంటుంది. ఏపీ భవిష్యత్తు నిలవాలంటే, రాజధానిని ఒక సెంటిమెంట్ గా కాకుండా 'కమిట్‌మెంట్' గా భావించే నాయకత్వం కొనసాగాల్సిన అవసరం ఉంది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్చను ప్రారంభిస్తూ గత ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచస్థాయి రాజధానిని నిర్మించాలనే సంకల్పంతో 34 వేల ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. కానీ, జగన్ మోహన్ రెడ్డి కేవలం రాజకీయ కక్షతో రాజధానిని స్మశానంగా మార్చారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాజధానుల ముసుగులో అమరావతిని అనాథను చేశారని, రైతులను రోడ్డున పడేసిన పాపం గత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు చేస్తున్న తీర్మానం అమరావతికి రక్షణ కవచంలా మారుతుందని భరోసా ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ఘాటుగా స్పందించారు. అమరావతి అనేది కేవలం ఒక కులానికో, ప్రాంతానికో చెందింది కాదు.. అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం అని గర్జించారు. జగన్ సర్కార్ రాజధానిని చెరబట్టి రాష్ట్ర భవిష్యత్తును పదేళ్లు వెనక్కి నెట్టేసిందని విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు రాకుండా పారిపోయారని, కనీసం తప్పు ఒప్పుకునే ధైర్యం కూడా వారికి లేదని ఎద్దేవా చేశారు. అమరావతిని వెలుగుల జిలుగుల నగరంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చాటిచెప్పారు. ఐదేళ్ల పాలనను సైకో పాలన గా నారా లోకేష్ అభివర్ణించారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక గ్రాఫిక్స్ అంటూ అబద్ధాలు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇన్సైడర్ ట్రేడింగ్ పేరుతో బురదజల్లి, కోర్టుల చుట్టూ తిప్పి కాలయాపన చేశారని దుయ్యబట్టారు. ఇప్పుడు అమరావతికి కేంద్రం నుంచి నిధులు రాబట్టడమే కాకుండా, చట్టబద్ధత కల్పించి ఏ శక్తీ అడ్డుకోలేని విధంగా అభివృద్ధి చేస్తామని లోకేష్ స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో అమరావతి రైతులపై జరిగిన దాడులు, అక్రమ కేసులను అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. బీజేపీ సభ్యుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి కట్టుబడి ఉందని, విభజన చట్టం సవరణ ద్వారా దీనికి మరింత బలం వస్తుందని పేర్కొన్నారు. విష్ణుకుమార్ రాజు వంటి నేతలు కూడా జగన్ ప్రభుత్వం చేసిన రాజధాని ద్రోహం ను అంకెలు, సాక్ష్యాలతో సహా వివరించారు. ఈ చర్చకు వైసీపీ హాజరుకాకపోవడం ఆ పార్టీకి పెద్ద దెబ్బగా మారింది. కూటమి నేతలు చేసిన తీవ్రమైన ఆరోపణలను తిప్పికొట్టే అవకాశం ఉన్నా, సభను బహిష్కరించడం ద్వారా వైసీపీ తన ఓటమి ని అంగీకరించినట్లయింది. తప్పు ఒప్పుకున్నట్లయింది.

## అమరావతి ఎప్పుడు ప్రారంభం అవుతుందో తెలుసా

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు ఎప్పటికి పూర్తవుతాయనే దానిపై సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానంపై చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా అమరావతిలో చేపట్టిన నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయనే దానిపై సీఎ చంద్రబాబు వివరాలు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణ పనులను 2025 మే 2వ తేదీన పునఃప్రారంభించినట్లు చంద్రబాబు గుర్తు చేశారు. 2028 ఆగస్ట్ నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసి.. ప్రారంభోత్సవానికి మరోసారి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే అమరావతిలోని ట్రంక్ రోడ్లను మే 27, 2027 నాటి పూర్తిచేస్తామని చంద్రబాబు తెలిపారు. అమరావతి లేఅవుట్లను మే 27, 2028 నాటికి, ఏపీ అసెంబ్లీ నిర్మాణాన్ని మే 28, 2028 నాటికల్లా పూర్తిచేస్తామని చంద్రబాబు వివరించారు. అలాగే ఏపీ హైకోర్టు నిర్మాణాన్ని జూన్ 20, 2028 నాటికి.. అమరావతి ఐకానిక్ టవర్ల నిర్మాణాన్ని ఆగస్ట్ 4, 2028 నాటికి పూర్తిచేసి.. ప్రధాని మోదీని ప్రారంభోత్సానికి ఆహ్వానిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అమరావతి ప్రజా రాజధాని అని చెప్పిన చంద్రబాబు.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే చట్టబద్ధత కల్పిస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది నెలల కాలంలోనే అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణాలను పూర్తి చేశామని చంద్రబాబు వివరించారు. అమరావతిలో ప్రస్తుతం 56 వేలకోట్ల రూపాయల విలువైన పనులు జరుగుతున్నాయని.. 2028 నాటికి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అమరావతిలో హింసను సృష్టించాలని ప్రయత్నించేవారికి.. అదే చివరి రోజు అవుతుందంటూ చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉంటుందని.. అది అమరావతి మాత్రమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని ఎవరూ టచ్ చేయలేరంటూ చంద్రబాబు స్పష్టం చేశారు

## పార్టీలు మార్పులు తప్పవా?

విజయవాడ : ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నాయకుల పాత్ర మరింత కీలకంగా మారుతున్నది. గత ఎన్నికల సమయంలోనే చాలా మంది నాయకులు తమ రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పార్టీలను మార్చడం కనిపించింది. ఎవరికైతే ఎక్కడ అవకాశాలు కనిపించాయో, వారు ఆ దిశగా అడుగులు వేసిన పరిస్థితి ఏర్పడింది. టీడీపీ, జనసేన, వైసీపీ ఇలా ఏ పార్టీలో చూసినా ఎన్నికల ముందు మార్పులు కనిపిస్తూనే ఉంటాయి. గెలిచిన వారు తమ స్థాయిని పెంచుకోగా, ఓడిన వారు కొత్త అవకాశాల కోసం మళ్లీ రాజకీయ సమీకరణలను పరిశీలిస్తున్నారు. రాబోయే ఎన్నికల నాటికి ఈ మార్పులు మరింత వేగంగా జరుగుతాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా నియోజక వర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో, రాజకీయ నాయకులకు మరింత స్వేచ్ఛ లభించనుంది. ఇది ఒకవైపు పార్టీలకు కూడా అవసరం అవుతుంది. ఎందుకంటే కొత్త సీట్లు పెరిగినప్పుడు సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం కీలకం అవుతుంది. అందువల్ల గెలుపు సామర్థ్యం ఉన్న నాయకులను ఆకర్షించేందుకు పార్టీలు కూడా ముందుకు రావాల్సి ఉంటుంది. గత ఎన్నికల సమయంలో టికెట్ల కోసం జరిగిన రాజకీయ మార్పులు అందరికీ గుర్తున్నాయి. చాలామంది నాయకులు తమకు టికెట్ వచ్చే అవకాశాలను బట్టి పార్టీలు మార్చుకున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు కూడా గెలుపు గుర్రాలుగా భావించిన నాయకులను ప్రత్యేకంగా ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నాయి. ఈ విధంగా ఇరువర్గాల మధ్య పరస్పర ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి పరిస్థితుల్లో ఈ ధోరణి మరింత పెరిగే అవకాశముంది. నియోజకవర్గాల పునర్విభజన వల్ల కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడతాయి. కొత్త ప్రాంతాలు, కొత్త ఓటరు సమీకరణాలు రావడం వల్ల నాయకులు తమకు అనుకూలంగా ఉండే పార్టీలు లేదా వర్గాలను ఎంచుకునే స్వేచ్ఛ పొందుతారు. దీంతో రాజకీయాల్లో వ్యక్తిగత నిర్ణయాలకు ఎక్కువ ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంది. అయితే ఈ స్వేచ్ఛకు మరో కోణం కూడా ఉంది. నాయకులు తరచూ పార్టీలు మారడం వల్ల రాజకీయ స్థిరత్వం దెబ్బతినే ప్రమాదం ఉందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన సమయంలో కూడా ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అప్పట్లో అనేక మంది నాయకులు తమకు అనుకూలంగా పార్టీలను మార్చుకుని రాజకీయంగా కొత్త అవకాశాలను అందిపుచ్చుకున్నారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి పునరావృతం అవుతుందా లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

కొందరు నాయకులు పార్టీ పట్ల నిబద్ధత చూపుతారా లేక వ్యక్తిగత ప్రయోజనాలను ముందుకు పెట్టుకుంటారా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజల అభిప్రాయం కూడా ఈ విషయంలో కీలకంగా మారే అవకాశం ఉంది. మరోపక్క ఇలా పార్టీలు మారిన వారికి పదవులు కట్టు పెట్టడం వల్ల కొన్ని సంవత్సరాలుగా పార్టీని నమ్ముకున్న వారి మనోభావాలు దెబ్బతింటున్నాయి. మొత్తంగా చూస్తే ప్రస్తుతం ఉన్న రాజకీయ వాతావరణం పవర్ఫుల్ నాయకులకు అనుకూలంగా మారుతోంది. ఈ అవకాశాన్ని వారు ఎలా వినియోగించుకుంటారన్నది రాబోయే రోజుల్లో స్పష్టతకు వస్తుంది. భవిష్యత్తులో రాజకీయ సమీకరణాల్లో మార్పులు తప్పవని సంకేతాలు కనిపిస్తున్నాయి.

# కడపలో స్టీల్ ప్లాంట్ అడుగులు

కడప : ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె పరిసరాల్లో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టుకు సంబంధించి, సుమారు 3 వేల ఎకరాలకు పైగా భూమిని జిందాల్ స్టీల్ ఆంధ్ర లిమిటెడ్ సంస్థకు అప్పగిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. దశాబ్దాలుగా రాయలసీమ ప్రజల కలగా ఉన్న ఈ ఉక్కు పరిశ్రమ సాకారం కావడానికి ఈ భూముల బదిలీ ఒక ప్రధాన మలుపుగా భావిస్తున్నారు. గతంలో ఈ ప్రాజెక్టు కోసం వివిధ సంస్థలతో చర్చలు జరిగినప్పటికీ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉక్కు ఉత్పత్తి చేసేందుకు జిందాల్ గ్రూప్ ముందుకు వచ్చింది. ఈ ప్లాంట్ ద్వారా ఏటా దాదాపు 3 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం జిందాల్ సంస్థ సుమారు రూ. 8,883 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. భూమి అప్పగింత ప్రక్రియ పూర్తి కావడంతో, ఇక ప్లాంట్ నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయి. ఈ ప్రాజెక్టు వల్ల రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి ఊపందుకోవడమే కాకుండా, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేల సంఖ్యలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా వెనుకబడిన కడప జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అనుబంధ పరిశ్రమలు కూడా వెలిసే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన నీరు, విద్యుత్ రహదారి సౌకర్యాలను కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. భూసేకరణ సమయంలో స్థానిక రైతుల నుంచి వచ్చిన అభ్యర్థనలు, పరిహారం పంపిణీ వంటి అంశాలను ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించింది. వైసీపీ హాయంలో శంకుస్థాపన జరిగినప్పటికీ.. భూ సమస్యలను పరిష్కరించకపోవడంతో పట్టాలెక్కలేదు. ఇప్పుడు ప్రభుత్వం అన్నీ పరిష్కరిస్తోంది. జిందాల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ ఈ ప్రాజెక్టును చేపట్టడం వల్ల నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తవుతుందని అటు రాజకీయ వర్గాలు, ఇటు పారిశ్రామిక నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ పారిశ్రామిక ముఖచిత్రంలో కడప స్టీల్ ప్లాంట్ ఒక మైలురాయిగా నిలవనుంది. స్టీల్ ప్లాంట్ నిర్మించాలన్నది దశాబ్దాల కల. జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నది గత కొన్నేళ్లుగా ఆలోచన. ఎట్టకేలకు అది కార్యరూపం దాల్చబోతోంది. ఈ పరిశ్రమ కోసం సేకరించిన మూడువేల ఎకరాలకు పైగా భూమిని జిందాల్ స్టీల్ ఆంధ్ర పరిశ్రమకు బదలాయించింది కూటమి ప్రభుత్వం. అందుకు సంబంధించి ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. దశాబ్దాల కల నెరవేరే రోజు ఆసన్నం అయ్యింది. గతంలో ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు చాలా కంపెనీలతో చర్చలు జరిగాయి. అయితే అత్యున్నత ప్రమాణాలతో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి జిందాల్ స్టీల్ ఆంధ్ర కంపెనీ ముందుకు వచ్చింది. ఈ కంపెనీ దాదాపు మూడు మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిందాల్ స్టీల్ ఆంధ్ర కంపెనీ సుమారు రూ. 8,883 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం విశేషం. ప్రధానమైన భూ బదలాయింపు జరగడంతో మిగిలిన పనులు మొదలు పెట్టనుంది జిందాల్వెనుకబడిన జిల్లాగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది ప్రధాన లక్ష్యం. అందులో భాగంగా ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. శంకుస్థాపన కూడా చేసింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పరిహారం పంపిణీ పూర్తి అయ్యింది. మరోవైపు ప్లాంట్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పన పై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. రహదారులతోపాటు తాగునీరు అందించాలని నిర్ణయించింది. మొత్తానికి అయితే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ఒక ముందడుగు పడినట్లు అయ్యింది.

## పార్లమెంట్‌లో వైసీపీ స్టాండ్ ఏంటీ?

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులు ప్రస్తుతం తీవ్ర విభజనతో సాగుతున్నాయి. ఇక్కడ రాజకీయ పార్టీలు ఒకరినొకరు ప్రత్యర్థులుగా కాకుండా శత్రువులుగా చూసుకునే స్థాయికి చేరుకున్నాయని అనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండగా, ప్రజాస్వామ్య సంప్రదాయాలు కూడా చాలా వరకు కనుమరుగయ్యాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కనిపించే చర్చా సంస్కృతి, పరస్పర గౌరవం వంటి అంశాలు ఏపీలో కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధ హోదా కల్పించాలనే అంశంపై రాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశం నిర్వహించి తీర్మానం ఆమోదించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే అదే సమయంలో శాసన మండలి లో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టకపోవడం రాజకీయంగా చర్చకు దారితీసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిపై విమర్శలు చేస్తూ, ఇది కేవలం రాజకీయ నాటకమని ఆరోపిస్తోంది. రెండు సభలు ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమైన అంశాలను రెండింటిలోనూ చర్చించడం సాధారణ పద్ధతి. కానీ ఈ సందర్భంలో పరిస్థితి భిన్నంగా మారింది. అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ వారు చర్చకు దూరంగా ఉండటం గమనార్హం. మరోవైపు మండలిలో వైసీపీకి బలం ఎక్కువగా ఉండడంతో అక్కడ చర్చ జరగాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిని రాజకీయ వ్యూహంగా చూడాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ అంశంలో కూటమి ప్రభుత్వం కూడా తన నిర్ణయాన్ని స్పష్టంగా తీసుకుందని అంటున్నారు. అమరావతి విషయంలో రాష్ట్ర శాసనసభ తీర్మానం కేవలం అభిప్రాయాన్ని తెలియజేయడానికే పరిమితమని నిపుణులు చెబుతున్నారు. ఇది చట్టం చేసే ప్రక్రియ కాదని, కేవలం కేంద్రానికి రాష్ట్ర అభిప్రాయం చేరవేయడమే ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేస్తున్నారు. అసలు చట్టబద్ధ ప్రక్రియ మొత్తం పార్లమెంట్ పరిధిలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో మార్పులు చేయాల్సి ఉండటంతో, కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లు ప్రవేశపెడుతుంది. ఆ బిల్లు రెండు సభల్లో ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుంది. అప్పుడే అమరావతి అధికారికంగా శాశ్వత రాజధానిగా గుర్తింపు పొందుతుంది.

ఈ నేపథ్యంలో శాసన మండలిలో తీర్మానం ప్రవేశపెట్టకపోవడం పెద్ద సమస్య కాదని కొందరు రాజ్యాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే కేంద్రం కోరింది రాష్ట్ర అసెంబ్లీ అభిప్రాయం మాత్రమేనని, అది తీర్మానం ద్వారా పంపించబడిందని వారు చెబుతున్నారు. ఇక వైసీపీ ఈ అంశంపై విమర్శలు చేయడం వల్ల రాజకీయంగా వారికి నష్టం జరిగే అవకాశం ఉందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ చర్చలో పాల్గొనకపోవడం ప్రజల్లో ప్రతికూల అభిప్రాయాన్ని కలిగించవచ్చని అంటున్నారు. మొత్తంగా అమరావతి అంశం చుట్టూ రాజకీయంగా వేడి పెరుగుతుండగా, రాబోయే రోజుల్లో కేంద్ర స్థాయిలో తీసుకునే నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి.

## ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ

ఇచ్చాపురం :ఆదివాసీ యువకునిపై ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాలం.అశోక్ బాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన వెనక్కి తీసుకోని బహిరంగ క్షమాపణలు కోరారు. ఎస్టి కులంలో బెంతోరియా సామాజిక వర్గాన్ని చేరుస్తు న్నారని వారిని ఎస్టిలుగా పరిగనించవ ద్దని ఎస్టి వర్గాలు అశోక్ బాబును కలవ డానికి వచ్చినప్పుడు ఎస్టి యువకుడు భగవాన్ తనను ఉద్దేశించి అసెంబ్లీలో మాట్లాడానికి నువ్వెవరు! అని ప్రశ్నించటంతో తాను ఆవేశంలో ఆ వ్యాఖ్యలు అతనిపై చేసానే కానీ ఆ సామజిక వర్గాన్ని ఉద్దేశించి కాదని అన్నారు. 26వ తారీఖున జరిగిన మొత్తం సంభాషణ వార్తలు వేస్తే బాగున్నని కానీ కొంతమంది ఆ విజువల్స్ ను ఎడిటింగ్ చేసి తాను తప్పువమాట్లాడినట్లు చూపించటం తగదని ఆవేదన వ్యక్తం చేసారు. ఆ రోజు ఆ యువకుడు తరుపున ఆ సామజికవర్గం తనకు క్షమాపణ చెప్పారని అది ప్రజలకు తెలిసేలా చేసుంటే విషయం తారస్థాయికి చేరేది కాదని అన్నారు. వైసీపీ హయాంలో బెంతోరియా కులానికి చేసింది ఏమి లేకపోయిన తన వ్యాఖ్యలను సామజిక మాధ్యమాల్లో పెట్టి తనను బయపెట్టాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని ఇటువంటి తాటాకు చప్పుల్లకు భయపడేది లేదని హెచ్చరించారు.

## సిక్కోలులో దువ్వాడ రాజకీయం

శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా రాజకీయాలు చాలా విచిత్రంగా ఉంటాయి. దశాబ్దాలుగా ఇక్కడ రాజకీయం కింజరాపు వర్సెస్ ధర్మాన ఫ్యామిలీ అన్నట్టు ఉంటుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధర్మాన.. టిడిపి అధికారంలోకి వస్తే కింజరాపు కుటుంబాల హవా ఉంటుంది. అదే చాలామంది రాజకీయ పార్టీల నేతలకు మింగుడు పడని విషయం. ఇప్పుడు అటువంటి సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు దువ్వాడ శ్రీనివాస్. ఆ రెండు కుటుంబాల మధ్య రాజకీయ అనైతిక బంధం కొనసాగుతోందని ఆయన చెబుతున్నారు. గత కొద్ది కాలంగా ఇదే విషయాన్ని పదేపదే హెచ్చరిస్తూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా ఆ రెండు కుటుంబాలకు గట్టి వార్నింగ్ ఇస్తున్నారు. దువ్వాడ శ్రీనివాస్ కు నేరుగా రాజకీయ ప్రత్యర్థి కింజరాపు ఫ్యామిలీ కాగా.. ఒకే పార్టీలో ప్రత్యర్థులు ధర్మాన సోదరులు. ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబ వ్యవహారాలతో వైసిపి సస్పెన్షన్ వేటులో ఉన్నారు దువ్వాడ శ్రీనివాస్. అయితే వైసీపీలో తన సస్పెన్షన్ కు ధర్మాన, కింజరాపు కుటుంబాలే కారణమని కోపంతో రగిలిపోతున్నారు. అయితే దువ్వాడ శ్రీనివాస్ మాత్రం విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తన మనసునిండా జగన్మోహన్ రెడ్డి ఉన్నారని చెబుతున్నారు. అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ధర్మాన సోదరులు తనను సస్పెండ్ చేయించారని చెప్పుకొస్తున్నారు. అయినా సరే పార్టీలోకి వస్తానని తేల్చి చెప్తున్నారు. జగన్ మాత్రం ఏం సినిమా హీరో అనుకుంటున్నావా అని వ్యంగ్యంగా అడుగుతున్నారు. అదే సమయంలో కింజరాపు కుటుంబం పై కూడా నోరు పారేసుకుంటున్నారు. నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ బాబాయ్ అబ్బాయిలను హెచ్చరిస్తున్నారు. తను చెప్పాలనుకున్నది చెబుతున్న దువ్వాడ శ్రీనివాస్ మాటను ఎవరు వినే పరిస్థితిలో లేరు. జగన్ పై అభిమానం



కొండంత ఉంది. కానీ వైసీపీలో చోటు లేదు. ధర్మాన కుటుంబం పార్టీని నాశనం చేసిందని చెబుతున్నారు. కానీ వారు లేకుండా ఇప్పుడు జిల్లాలో పార్టీ లేదు. కింజరాపు ఫ్యామిలీ ఏం చేయలేదని చెబుతున్నారు. కానీ జిల్లాలో ఆ కుటుంబానికి మంచి ఆదరణ ఉంది. అందుకే ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ సొంత యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని కింజరాపు, ధర్మాన కుటుంబం పై ఓ రేంజ్ లో విరుచుకుపడుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో మూలపేట కోర్టు నిర్మాణం దాదాపు చివరి దశకు వచ్చింది.

అయితే ఆ పోర్టు తమ ప్రభుత్వ హయాంలో జరిగిందని వైసిపి, ఇటు టిడిపి క్రెడిట్ కోసం ఆరాటపడుతున్నాయి. ధర్మాన సోదరుల నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీమూలపేట కోర్టు సందర్శనకు సిద్ధపడింది. దీంతో మళ్లీ దువ్వాడ శ్రీనివాస్ కు కోపం వచ్చింది. పళ్ళు కొరుకుతూ రగిలిపోతూ కనిపించారు దువ్వాడ శ్రీనివాస్. ఆ పోర్టు క్రెడిట్ జగన్మోహన్ రెడ్డిదని..

## ప్రజా పరిష్కార వేదికలో 14 వినతులు స్వీకరణ

అరకులోయ : అరకులోయ మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎంపిడిఓ లోవరాజు ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో బాగాంగ అరకులోయ మండల పరిధి గ్రామాల ప్రజలు సమస్యల తో కూడిన 14 వినతులను అందించారు. ఈ ప్రజా పరిష్కార వేదిక లో ప్రజలు పాల్గొని బస్కీ పంచాయతీ కేంద్రం తో పాటు జాకరవలస, కంజరతోట, గ్రామాల్లోని మంచినీటి సమస్య పరిష్కారించాలని సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని గిరిజనులు కోరారు. అలాగే సుంకర మెట్ట పంచాయతీలో గందమెట్ట గ్రామంలో అంగన్వాడి బిల్డింగ్ మిగిలిన బకాయి బిల్లు చెల్లించాలని చెప్పారు. అలాగే పెదలబుడు పంచాయతీ శరభగుడ గ్రామంలో సీసీ రోడ్ ,కల్వర్టు నిర్మించాలన్నారు. అలాగే శిరగం పంచాయతీలో రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో కోడిపుంజువలస నుండి వర్ర గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రవాణా కష్టాలు తీర్చాలని అలాగే నడిమి వలస గ్రామ సమీపంలో ఉన్న వాగు వద్ద మినీ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని,వర్ర తోకవలసలో గుక్కెడు మంచి నీరు లేక ప్రజలు అనేక అగచాట్లు పడుతున్నారని ఆ గ్రామంలో మంచి నీటి సౌకర్యం కల్పించాలని అలాగే పాఠశాల భవనం లేక విద్యార్థులు రేకు షెడ్డు లో విద్యాబోధన చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని అలాగే వర్ర గ్రామం లో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆ పంచాయతీ ప్రజలు కోరారు.

అలాగే మాదల పంచాయతీలో సరుబెడ్డ జంక్షన్ నుండి రత్తగుడ పొట్టింగిపాడు ,రోడ్డు ను పూర్తి చేయాలని పిర్యాదు లో పేర్కొన్నారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు.

## నగరంలో పాలమూరు బిడ్డలకు కార్పొరేటర్ టికెట్లు కేటాయించండి.



కూకట్ పల్లి, మార్చి 31, ప్రజా కలం ప్రతినిధి:

మూడు కార్పొరేషన్లతో మహానగరంగా విస్తరిస్తున్న హైదరాబాదులో పాలమూరు బిడ్డలకు కార్పొరేటర్ టికెట్లు కేటాయించాలని పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి విన్నవించారు. మంగళవారం సంక్షేమ సంఘం సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ మహానగరంలో కొత్తగా ఏర్పాటైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజి గిరి మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అత్యధిక పాలమూరు వాసులు నివాసం ఉంటున్న ప్రాంతాలలో పాలమూరు బిడ్డలకు కార్పొరేటర్ టికెట్ కేటాయించి రాజకీయంగా ఎదిగేలా సహకరించాలని సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో శంషిగూడ, ఆల్విన్ కాలనీ, వెంకటేశ్వర నగర్, కూకట్ పల్లి నియోజక వర్గంలో బాలానగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోరబండ, రెహ్మత్ నగర్ డివిజన్లలో పాలమూరు వాసులు అత్యధికంగా నివాసం ఉంటున్నారని పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్ మహా నగర నిర్మాణంలో, అభివృద్ధిలో పాలమూరు వాసులు, కార్మికులు అందించిన సేవలు, పాలమూరు వాసుల పాత్ర ఎనలేనిదన్నారు. పాలమూరు వాసులు అత్యధికంగా నివాసముండే ప్రాంతాలలో పాలమూరు బిడ్డలకే కార్పొరేటర్ టికెట్లు కేటాయించాలని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఆయన సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం పెద్దలు కే. దేవన్న, సంఘం అధ్యక్షుడు ఎంఏ. కరీమ్ , ప్రధాన కార్యదర్శి గోపాస్ రవీందర్, ఉపాధ్యక్షుడు లోకేష్ రెడ్డి, బంగారి శ్రీను, సాయి కుమార్ లు పాల్గొన్నారు.








# ప్రజా పాలన--ప్రజా ప్రణాళికపై కలెక్టర్లతో డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్.

సిద్దిపేట (ప్రజాకలం) మార్చి 31.

ప్రజా పాలన--ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) అమలుపై రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలను విస్తృతంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మంగళవారం ప్రజాభవన్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమయ్యే గ్రామసభలను రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి, అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. రైతు భరోసా లబ్ధిదారులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలను గ్రామసభల్లో చదివి వినిపించాలని పేర్కొన్నారు.

ఇప్పటివరకు అమలులో ఉన్న సంక్షేమ పథకాలతో పాటు జూన్ 2 నుంచి అమలు కానున్న జీవిత బీమా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం పథకం కింద మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందిస్తున్న విషయాన్ని వివరించాలని చెప్పారు. ఇంటర్ కళాశాలల్లో కొత్తగా ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు విడుదలైన నిధుల వివరాలను గ్రామసభల్లో ప్రకటించాలని, సాంస్కృతిక శాఖ మరియు పౌర సంబంధాల శాఖ సహకారంతో ఈ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.

ప్రజా పాలన కార్యక్రమంపై కలెక్టర్ల నుంచి నిరంతరం సమాచారం సేకరించనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ 2 నుంచి జిల్లాలో గ్రామసభలు, మున్సిపల్ వార్డు సభలను ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

సిద్దిపేట (ప్రజాకలం) మార్చి 31.

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో వరంలాంటిదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం ఎల్కంటి గ్రామానికి చెందిన జాల రమేష్‌కు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ఖర్చు చేసిన డబ్బును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి పొందడం పేదలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకం అందజేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఎల్‌ఓసీ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు భరోసాగా నిలుస్తోందని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మాజీ సర్పంచ్ చిరంజీవి, మండల నాయకులు పాపని వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం మహిళలకు ఒక వరం.

**- సంగారెడ్డి డిపో పరిధిలో 2,55,65,000. మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు.**

**- రీజినల్ మేనేజర్ విజయభాస్కర్.**





సంగారెడ్డి ప్రతినిధి మార్చి 31(ప్రజా కలం):

సంగారెడ్డి తెలంగాణ ఆర్టీసీ లో మహాలక్ష్మి పథకం మహిళను మహాలక్ష్మిగా గౌరవించడం మన సంస్కృతి. మహాలక్ష్మి పథకం క్రింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి టి.జి.ఎస్.ఆర్.టి.సి నడిపే బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం డిసెంబర్ 9, 2023 నుండి కల్పించడం జరిగింది. ప్రయాణించే దూరంపైన, ప్రయాణించే పర్యాయాలపైన ఎటువంటి పరిమితి లేదు. ఈ పథకం ద్వారా తేదీ 29.03.26. వరకు రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేయడం జరిగిందన్నారు. దీని ద్వార 10,000 కోట్ల రూపాయలు మహిళ మణులు ఆదా చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి న్యూ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్మన్ కూన వనిత సంతోష్ , సంగారెడ్డి మున్సిపల్ మహిళా కౌన్సిలర్ సభ్యులు పాల్గొన్నారు. రీజినల్ మేనేజర్ విజయ భాస్కర్ సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగింది. రీజనల్ మేనేజర్ విజయభాస్కర్ మాట్లాడుతూ ఇప్పటివరకు సంగారెడ్డి డిపోలో 2 కోట్ల మంది 55 లక్షల 65 వెయ్యిల మహిళ ప్రయాణికలు ఈ సదుపాయం వినియోగించుకొని సుమారు 90 కోట్ల 74 లక్షల రూపాయలు నగదు ఆదా చేసుకోవడం జరిగిందని జిల్లాలో 4 కోట్ల 98 లక్షల 10 వెయ్యిల మంది మహిళలు మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం ఉపయోగించుకొని 224 కోట్ల 68 లక్షల రూపాయలు మహిళలు జమ చేసుకున్నట్టని చెప్పారు

మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ మహిళలను మహాలక్ష్మి గా కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యము అని ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం వల్లన మహిళలకు చార్జీల రూపంలో డబ్బులు ఆదా అవుతున్నాయి. బస్సులో ప్రయాణించే మహిళలకు స్వతహాగా ధైర్యంగా పల్లె నుంచి పట్టణాల కు ప్రయాణం చేస్తున్నారని వారి లో ఆత్మస్థైర్యం పెరిగిందని, బస్సులో ప్రయాణించే మహిళలను శాలువా బహుమతి తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గ్రామ దేవతల వార్షికోత్సవం

## -భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ వేడుకలు



గజ్వేల్:31 మార్చి 2026(ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ,నల్ల పోచమ్మ అమ్మవార్ల ఆలయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.గ్రామ పొలిమేరల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు నిర్వహించిన ఈ ఉత్సవాల్లో గ్రామ ప్రజలు,పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఉదయం నుంచే ఆలయంలో అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు,విశేష అలంకరణలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను సిద్ధం చేసి,బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు సమర్పించారు.లోక కళ్యాణార్థం, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుతూ అర్చకులు ఆలయ ప్రాంగణంలో హోమాలు,శాంతి పూజలు నిర్వహించారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఏటా ఈ ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాకని బిక్షపతి, వైస్ చైర్మన్ శివ్వని ఎల్లం,జనరల్ సెక్రటరీ సైదామొల్ల నాగరాజు, జాయింట్ సెక్రటరీ డాకని దత్తయ్య, క్యాషియర్ గుండ్ర నర్సింలు,ఆలయ కమిటీ సభ్యులు గుండ్ర నర్సయ్య, సాయిరాములు,సైదామొల్ల మల్లేశం, ఈదోళ్ల యాదగిరి,నల్ల శ్రీనివాస్,గజ్వేల్ సాయిలు,గుండ్ర నర్సింగరావు, మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.



# అందె గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం.

సిద్దిపేట (ప్రజాకలం) మార్చి 31.

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో అందె విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం హాస్పిటల్ సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన సుమారు 375 మంది ప్రజలు పాల్గొని తమ ఆరోగ్య సమస్యలను పరీక్షించుకుని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో గైనకాలజీ, ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్ సేవలు అందించడంతో పాటు బీపీ, షుగర్ మరియు గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను హాస్పిటల్‌కు ఉచితంగా తరలించి చికిత్స అందిస్తామని వైద్యులు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులు ప్రత్యక్షంగా పరీక్షించి, సరైన వైద్య సలహాలు అందించారు. అలాగే బుధవారం లక్ష్మక్కపల్లికి వెళ్లే వారికి ఆర్‌విఎం హాస్పిటల్ తరఫున ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బుర్ర సతీష్, గ్రామ సర్పంచ్ కదారి యాదగిరి, వైస్ చైర్మన్ జక్కుల రాజయ్య, జనరల్ సెక్రటరీ సుకూరి ప్రవీణ్, సభ్యులు గుజ్జేట్టి ప్రవీణ్, ఘనపురం సంతోష్, ఎక్కలదేవి రంజిత్, బుర్ర అఖిల్, సాయినాథ్, మాట్ల తరుణ్, తుడం వంశీ, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కిరణ్ సాగర్ ను సన్మానించిన టిపిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి.

గజ్వేల్ :31 మార్చ్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన కిరణ్ సాగర్ న మంగళవారం నాయిని యాదగిరి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఘన విజయం సాధించిన కిరణ్ సాగర్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ వ్యవస్థలో క్రియాశీల పాత్ర పోషిస్తూ సామాన్యులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తూ అందరి అభిమానం పొందిన కిరణ్ సాగర్ గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉంది,తన పదవీకాలంలో న్యాయమూర్తుల సమస్యల పరిష్కారానికి,బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తారని,ఆశిస్తూ,రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం,లాయర్ గా విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ,పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న కిరణ్ సాగర్ కు మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్థసారథి, సందీప్,సీనియర్ లాయర్స్ మరియు జూనియర్ లాయర్స్ తదితరులు పాల్గొన్నారు






# పార్టీ ఏర్పాటు పై క్యాడర్‌తో కవిత సమాలోచన

## మూడు రోజుల పాటు వరుస సమావేశాలు

హైదరాబాద్, మార్చి 31: ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో, ఆ సంస్థ శ్రేణులతో కీలక భేటీలు నిర్వహించనున్నారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు వరుసగా మూడు రోజుల పాటు ఉమ్మడి జిల్లాల వారీగా నాయకులు, కార్యకర్తలతో ఆమె సమాలోచనలు జరుపుతారు.

ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి మంగళవారం విడుదల చేశారు.

క్యాడర్ పై ఆధారపడిన కవిత, వారి సలహాలే కీలకం తెలంగాణ రాష్ట్ర స్వయం సమృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై ఇప్పటికే 50 కమిటీలతో అధ్యయనం చేయించిన కవిత, ఇప్పుడు క్షేత్రస్థాయి క్యాడర్ నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు. పార్టీ విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశాల్లో సుదీర్ఘంగా చర్చించ నున్నారు.?బుధవారంతొలి రోజు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మెదక్ ,రెండో రోజు ఉమ్మడిఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్,మూడో రోజు ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల ప్రతినిధులతో భేటీ కానున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ సమావేశాలు కొనసాగుతాయి.

# పాఠశాల, అంగన్వాడి కేంద్రాలపై కలెక్టర్ సమగ్ర పరిశీలన

## -విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి.





సంగారెడ్డి, ప్రతినిధి మార్చి 31(ప్రజాకలం):

జిల్లాలో విద్యా మరియు శిశు సంక్షేమ సేవల అమలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి వసతులు, సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు. మొదట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదుల పరిస్థితి, పరిశుభ్రత, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పాఠశాల పరిసరాలు, కాంపౌండ్ వాల్ వంటి మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యతపై ఆరా తీశారు. భోజనం బాగుందని విద్యార్థులు తెలపడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని వంటగది, పరిశుభ్రత, పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. పిల్లలకు గుడ్డు మరియు ఇతర పౌష్టికాహారం అందుతున్నదా అని ఆరా తీశారు. చిన్నారుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సరైన మోతాదులో పోషకాహారం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, చల్లని వాతావరణం కల్పించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, ఇండ్ల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిమ్మట మోనిన్ పరిశ్రమను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ పరిశ్రమలో అమలవుతున్న భద్రతా చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో వేణుగోపాల్, సర్పంచ్ అనంతరెడ్డి, హౌసింగ్ ఏఈ,తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 2 నుండి జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.

సంగారెడ్డి, ప్రతినిధి మార్చి 31(ప్రజాకలం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా, వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీ నుండి జిల్లాలో నిర్వహించనున్న గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి తదితరులతో కలిసి నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో గ్రామసభల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామసభ ఉదయం 10 గంటలకు ప్రారంభించాలని ఆదేశించారు . లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన వివరాలను ముందుగానే సిద్ధం చేయాలని, ప్రతి పథకం ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభలలో వ్యవసాయ శాఖకు సంబంధించిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, యాంత్రీకరణ పథకాలు, అలాగే ఆహార భద్రత కార్డులు, రేషన్ కార్డుల ద్వారా ఇంటింటికి సన్నబియ్యం పంపిణీ, చేయూత, మహాలక్ష్మి, గృహ జ్యోతి, మహిళా శక్తి, ఎస్‌హెచ్‌జీ రుణాలు, ఉపాధి హామీ పనులు తదితర ప్రభుత్వ పథకాలపై పూర్తి వివరాల సమాచారం అధికారుల వద్ద సిద్ధంగా ఉండాలని ఆదేశించారు . మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. త్వరలో అమలు కానున్న ప్రభుత్వ కొత్త పథకం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అన్నికుటుంబాలకు వర్తిస్తుందనే విషయాన్ని తెలియజేయాలని అన్నారు . ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వంటి కొత్త పథకాల వివరాలు కూడా గ్రామసభలలో వివరించాలన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు, రైతులు, మహిళా సంఘాలు తదితరులు గ్రామసభలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామసభల వివరాలను నోటీస్ బోర్డులలో ప్రదర్శించడంతో పాటు దండోరా, పోస్టర్ల ద్వారా గ్రామ ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గ్రామసభలలో లబ్ధిదారుల జాబితాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని తెలిపారు.కొత్త దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక కౌంటర్లు, ఫీడ్‌బ్యాక్ బాక్స్‌లు ఏర్పాటు చేయాలని, గ్రామసభలలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా అధికారులు కూడా ప్రతి గ్రామపంచాయతీకి హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో మండల పరిషత్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గద్దర్ ఫౌండేషన్ సభను జయప్రదం చేయండి.

## -ఏప్రిల్ 6న జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలపై జరిగే సభను జయప్రదం చేయండి.

సంగారెడ్డి ప్రతినిధి మార్చి 31:( ప్రజాకలం):

ప్రజా సంఘాల పిలుపు మేరకు గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న హైదరాబాద్ లో జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలపై రాష్ట్ర స్థాయి సభను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ప్రజాసంఘాల కన్వీనర్ అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ లోని అమరవీరుల స్థూపం వద్ద గద్దర్ ఫౌండేషన్ పోస్టర్ ను తెలంగాణ జేఏసీ జిల్లా కన్వీనర్ వై అశోక్ కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపల్ అనంతయ్య, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, డివిఎంసి సభ్యులు కాశపాగ ఇమ్మయ్య పంబళ్ల దుర్గాప్రసాద్ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కాల్పులు జరిగిన రోజున గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సభను నిర్వహిస్తారని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని తెలిపారు. ఏప్రిల్ 6న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటల నుండి జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాల సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఆర్ లక్ష్మి, నాగరాజు, నందకిషోర్, పోచయ్య, బంగారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారుల అంశం పై మండలిలో మాట్లాడిన రాములమ్మ కు కృతజ్ఞతలు

## భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమ కారులు ఫోరం



మల్హర్, మార్చి 31 ప్రజాకలం ప్రతినిధి....

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మానిఫేస్టోలో ఇచ్చిన హామీల అమలుపై శాసనమండలిలో ప్రస్తావించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ రాములమ్మ, విజయశాంతికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భూపాలపల్లి జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఉద్యమకారుల హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి ఆర్థికంగా, శారీరకంగా నష్ట పోయి అనేక ఇబ్బందులు పడుతున్న తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు ఎమ్మెల్సీ విజయశాంతికి ఉద్యమకారుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోండ్ర సారయ్య, వెంకటస్వామి, జునగరి పద్మ,మద్దుల విజయ, ఆకుల సదానందం, రాజేశం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళల ఆర్థిక ప్రగతి

## - తిప్పాపూర్ బస్టాండ్‌లో 10 వేల కోట్ల ఆదా' వేడుకలు ఘనంగా



వేములవాడ, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్‌లో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు రూ.10 వేల కోట్ల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసిన సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పుల్కం రాజు మహిళా ప్రయాణికులకు ఉచిత టికెట్లు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ నుంచి ఇతర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో బస్సు సౌకర్యాలు కల్పించారని తెలిపారు. నియోజకవర్గంలో మహిళా సంఘాల ఆర్థిక ఎదుగుదల కోసం ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ఆరు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆదా అవుతున్న నగదును మహిళలు పిల్లల విద్య, కుటుంబ అవసరాలకు వినియోగిస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, డిపో మేనేజర్ శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం..

## మహిళల ఆర్థికాభివృద్ధికి సోపానం- శ్రీగణేష్

## 200 కోట్లతో మోడ్రన్ బస్ స్టేషన్‌గా జేబీఎస్



సికింద్రాబాద్, మార్చి 31: ప్రజా కలం ప్రతినిధి

మహాలక్ష్మి పథకంతో రాష్ట్రవ్యాప్తంగా 10 వేల కోట్ల రూపాయలు మహిళలు అదా చేశారాని కంటోన్మెంట్ ఎమ్మెల్యే నారాయణన్ శ్రీ గణేష్ వెల్లడించారు.గత పదేళ్లలో జరగని అభివృద్ధి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాధ్యమవుతోందని,మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కార్యాచరణ చేపట్టారని స్పష్టం చేశారు. జేబీఎస్ (జీదీూ) బస్సు ప్రాంగణంలో నిర్వహించిన మహా లక్ష్మి ప్రథకం విజయోత్సవ సభ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ పథకంతో ఆర్టీసీ ?నష్టాల నుంచి లాభాల బాటలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, కానీ తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ290 లక్షల మంది మహిళలు ప్రయాణం చేసినట్లు లెక్కలు చెప్పారు. ఈ ఉచిత ప్రయాణం తో మహిళలు 10,000 కోట్ల ఆదా చేశారాణి వెల్లడించారు. నష్టాల్లో ఉన్న సంస్థ లాభాల బాట పట్టింది. సుమారు 290 కోట్ల మంది మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నట్లు తెలియపారు. గతంలో డబ్బులు లేక ప్రయాణాలు మానుకున్న మహిళలు, నేడు ధైర్యంగా ప్రయాణిస్తున్నారు. ప్రతి మహిళ నెలకు సగటున రూ. 2,000 వరకు ఆదా చేసుకుంటోంది అని వివరించారు.

**మహిళా సాధికారతే లక్ష్యం**

మహిళల పేరుతో అన్ని పథకాలు అమలు చేస్తున్నామని, సెర్ఫ్ , మెప్మా ద్వారా మహిళా సంఘాలే బస్సులు కొనుగోలు చేసి నడిపేలా ప్రోత్సహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. జేబీఎస్‌ను త్వరలోనే అత్యాధునిక మోడ్రన్ బస్ స్టేషన్ గా మారుస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి పేదలకు అండగా నిలిచామని గుర్తు చేశారు.

**చదువు, వైద్యానికి ఆదా చేసిన సొమ్ము: ఆర్ఎం శ్రీలత**

రంగారెడ్డి రీజనల్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో నెలకు రూ. 3,000 బస్సు పాసుల కోసం ఖర్చు చేసే మహిళలు, నేడు ఆ డబ్బును పిల్లల చదువుకు, వైద్యానికి ఉపయోగిస్తున్నారని తెలిపారు.గతంలో రోజుకు 40 లక్షల మంది ప్రయాణిస్తే, నేడు ఆ సంఖ్య 60 లక్షలకు చేరింది.వైద్యం కోసం మారుమూల ప్రాంతం నుంచి పట్టణాలను వెళుతున్నట్లు స్పష్టం చేశారు. చదువుకునే విద్యార్థులు, మాల్స్ లో పని చేసే మహిళలకు ఈ పథకం ఎంతో మేలు చేస్తోందన్నారు. గతంలో ఆర్టీసీ బస్సు కోసం ప్రయానికులు ఎదురు చూస్తే నేడు పరిస్థితి మారిందని ప్రయాణికులు బస్సు కోసం వేచి చూడాల్సి వస్తుందన్నారు.?ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం సరస్వతి,పిక్కెట్ డీఎంరవీందర్, ఆర్టీసీ ట్రాఫిక్ సీఐ యాకన్నా, ఆర్టీసీ సిబ్బంది స్థానిక సీఐ,సిబ్బంది పాల్గొన్నారు.



## వేములవాడలో అరుదైన మత్తుతో

# క్లిష్ట శస్త్రచికిత్స విజయవంతం

## - ప్రభుత్వ ఆసుపత్రిలోనే అధునాతన వైద్యం -- మహిళకు కొత్త జీవం

వేములవాడ, మార్చి 31 (ప్రజాకలం ప్రతినిధి): వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో అరుదైన మత్తు విధానంతో వైద్యులు క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లాకు చెందిన 60 ఏళ్ల మహిళ రొమ్ములో గడ్డ సమస్యతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరింది.ఆమెకు దీర్ఘకాలంగా షుగర్ ఉండటంతో పాటు నోరు పూర్తిగా తెరవలేని సమస్య ఉండటంతో సాధారణ జనరల్ అనస్థీషియా ఇవ్వడం సాధ్యంకాలేదు. దీంతో హైదరాబాద్‌కు తరలించే పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో మత్తు వైద్యులు డా. తిరుపతి, డా. రాజశ్రీల సలహాతో సీనియర్ శస్త్రచికిత్స నిపుణులు డా. పెంచలయ్య "సెగ్మెంటల్ థొరాసిక్ ఎపిడ్యూరల్ అనస్థీషియా" విధానాన్ని వినియోగించి ఇక్కడే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. డాక్టర్లు మోహన్ కృష్ణ, అలేఖ్యలతో కూడిన బృందం ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది.ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవీందర్ వైద్య బృందాన్ని అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో



సాధారణ కాన్పులు, శస్త్రచికిత్సలు సమర్థంగా జరుగుతున్నాయని, ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.శస్త్రచికిత్సలో పాల్గొన్న ఇతర సిబ్బందిని కూడా అభినందించారు.

# కాట బట్టేబాజ్ మాటలు బంద్ చేయ్



- హరీష్ రావు కోసం మాట్లాడే ముందు నీ స్థాయి తెలుసుకో
- ఐదు మున్సిపాలిటీలో చెంప చెల్లుమనిపించిన సిగ్గు రాలేదా
- పదవులు, టిక్కెట్లు అమ్ముకునే నీచ చరిత్ర నీది
- ప్రజల కోసమే సేవ చేసే తత్వం నాది మంత్రి దామోదర కూతురు పెళ్లి పేరుతో చేసినా వసూళ్ల సంగతి చెప్పమంటావా
- జిల్లా మంత్రి ఒత్తిడితోనే మా మీద అక్రమ మైనింగ్ కేసు
- సొంత కుటుంబ సభ్యులకే న్యాయం చేయని నువ్వా మా మీద మాట్లాడేది
- కాట ఆరోపించిన భూముల కబ్జా వట్టి మాటలే
- ఒక గజం భూమి కబ్జా నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే
- అనవసర ఆరోపణలు చేస్తే గట్టి గుణపాఠం చెప్తాం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఫైర్



**పటాన్ చేరు మార్చి 31 (ప్రజా కలం ప్రతినిధి)**

పటాన్ చెరు తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన మాజీ మంత్రి హరీష్ రావుపై, మూడు సార్లు ప్రజల మద్దతుతో గెలిచిన నా మీద మాట్లాడే స్థాయి కాట శ్రీనివాస్ గౌడ్ కు లేదని, ఇప్పటికైనా బట్టేబాజ్ మాటలు బంద్ చేసి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు.

పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు పైన, తన పైన వ్యక్తిగతంగ చేసిన ఆరోపణలు ఖండిస్తూ మంగళవారం పటాన్ చెరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు పటాన్ చెరు నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన చిత్తుగా ఓడిన కాట శ్రీనివాస్ గౌడ్ ఈ రోజు మాజీ మంత్రి హరీష్ రావుపై, మూడు సార్లు ప్రజల మద్దతుతో గెలిచిన నాపై ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీనీ ఓడించి ప్రజలు చెంపదెబ్బ కొట్టినట్టు గుణపాఠం చెప్పిన కాట తీరులో మార్పు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు కార్యకర్తలకు బీ ఫామ్ లు అమ్ముకోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి గ్రామానికి, మండలానికి, మున్సిపాలిటీలకు, డివిజన్లకు ఏజెంట్లను పెట్టుకొని బిల్డర్లు, పారిశ్రామికవేత్తల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడడం నిజం కదా అని ప్రశ్నించారు. పటాన్ చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని 40 లక్షలకు అమ్ముకున్నా విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఆరోపిస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు పెళ్లికి బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. జిల్లా మంత్రి దామోదర ఒత్తిడితోనే అధికారులను పావులుగా వాడుకొని తన సోదరుడిని అక్రమ మైనింగ్ కేసులో ఇరికించారని ఆరోపించారు.

**కోర్ట్ ఆదేశించిన రీ సర్వే చేయట్లేదు...**

2010లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పటాన్ చెరు రెవెన్యూ పరిధిలోని లక్డారంలో సర్వేనెంబర్ 738 లో 15 ఎకరాల భూమిని క్రషర్ కోసం కేటాయించారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అప్పటికే ఆ భూముల్లో ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ ఆ భూముల్లో జాతీయ రహదారికి సంబంధించి కంకరణ మైనింగ్ నిర్వహించారని అదే స్థలాన్ని తమ సంతోష్ శాండ్ కంపెనీకి మైనింగ్ కి కేటాయించగా మేము అక్కడ క్రషర్ వ్యాపారం నిర్వహించామన్నారు. అయితే అప్పటికే ప్రోగ్రెస్ కంపెనీ మైనింగ్ నిర్వహించిన వాటా తేల్చకుండానే తమపై మంత్రి దామోదర కక్ష కట్టి రాత్రికి రాత్రే 11 తప్పుడు కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 38 కోట్ల అక్రమ మైనింగ్ జరిగిందని ఆరోపిస్తూ పదిరెట్లు పెనాల్టీ వేసి 380 కోట్ల రాయల్టీ చెల్లించాలని అధికారులు ఆదేశించారని తెలిపారు. అయితే చివరకు 58 కోట్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ వ్యవహారంలో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించగా రీ సర్వే నిర్వహించి ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ కంపెనీ చేసిన మైనింగ్ లెక్క తేల్చాలని కోర్టు ఆదేశించిన అధికారుల పై ఒత్తిడి తెచ్చి సర్వే నిర్వహించకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

**భూకబ్జా ఆరోపణలు వట్టివే...**

పోచారం సర్వేనెంబర్ 62లో తమ కుటుంబ సభ్యులు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని భూమిని కబ్జా చేసి విక్రయించారన్న ఆరోపణలు అవసరమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 1974లో స్వాతంత్ర సమరయోధుల కోటా కింద సర్వే నంబర్ 62 లో వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. ఆ తర్వాత 1997 లో ఆ భూమిని ప్రేమ్ లాల్ అనే వ్యక్తికి అమ్మగా ఆ తర్వాత ఆ భూములను మరికొందరు కొని ప్లాట్లు చేసి ఇండ్లు నిర్మించి విక్రయించారని తెలిపారు. ఈ విషయంలో కాట నిజ నిజాలు నిర్ధారించకుండా ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు.

పాటి లోని ఆనంద్ నగర్ లేఔట్ లో ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భూముల్లో తమ ప్రమేయం లేకున్న తమపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అన్నారంలో 117 మంది రైతుల దగ్గర నుంచి 12 లక్షల రూపాయలు వసూలు చేశారన్న ఆరోపణలను ఖండించారు. ఆ భూములు 81 మందికి సర్టిఫికెట్లు అందించామన్నారు.

2001 నుంచి రాజకీయాల్లో ఉన్న తాను తన సొంత భూములను నమ్ముకుని ప్రజాసేవ చేస్తున్నానని వెల్లడించారు. ఒక గజం స్థలం నేను కబ్జా చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని స్పష్టం చేశారు.

**కుటుంబానికి న్యాయం చేయని నువ్వా మాట్లాడేది..**

సొంత కుటుంబ సభ్యులను మోసం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్ మా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. సొంత తల్లికి తిండి పెట్టకుండా, తోడబుట్టిన తోబుట్టువులను, అన్నా వదినలను మోసం చేస్తే పోలీస్ స్టేషన్ కు వెళ్లి పంచాయతీ పెట్టుకునే ఈ దుర్మార్గుడు ప్రజలకు సేవ చేస్తానని డైలాగులు కొట్టడం హాస్యాస్పదమన్నారు.

సొంత కుటుంబ సభ్యులకు న్యాయం చేయని నువ్వు పటాన్ చెరు ప్రజలకు ఏం ఒరగబెడుతావని ప్రశ్నించారు. అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకొని ప్రభుత్వం దగ్గర నిధులు తెచ్చి పటాన్ చెరు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలని హితవు పలికారు. మరొకసారి అవాకులు చేవాకులు మాట్లాడుతూ అవాస్తవాలను ప్రచారం చేస్తే గట్టి బుద్ధి చెప్తామని ఎమ్మెల్యే జీఎంఆర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కార్పొరేటర్లు సపన దేవ్, శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, దేవానంద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులకు హైడ్రా 'షాక్'

- ఇందిరా పార్కులో అక్రమ నిర్మాణాలు బంద్!
- 57 ఏళ్ల నిరీక్షణకు తెర.. ఆర్కే పురం ఆఫీసర్స్ కాలనీ పార్కు స్థలం స్వాధీనం
- కాలనీవాసుల పోరాట పటిమకు ఫిదా అయిన కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, మార్చి 31 (ప్రజా కలం):**

నగరంలోని బహిరంగ ప్రదేశాలు, పార్కు స్థలాలను కబ్జా చేస్తున్న వారిపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపుతోంది. సోమవారం హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు కీలక ప్రాంతాల్లో కబ్జాలను అడ్డుకున్నారు. లోయర్ ట్యాంక్ బండ్‌లోని చారిత్రాత్మక ఇందిరా పార్కుతో పాటు, దశాబ్దాలుగా వివాదంలో ఉన్న ఆర్కే పురం ఆఫీసర్స్ కాలనీ పార్కును కాపాడి స్థానికుల్లో భరోసా నింపారు.

**ఇందిరా పార్కులో 'కరాటే' కబ్జాకు చెక్!**

ఇందిరా పార్కులో కొత్త స్కేటింగ్ రింగ్ అందుబాటులోకి రావడంతో, ఖాళీగా ఉన్న పాత చిన్న స్కేటింగ్ రింగ్‌పై కబ్జాదారుల కన్ను పడింది. సఫీ అనే వ్యక్తి సమ్మర్ క్యాంప్ పేరుతో అక్కడ ఎంటర్ అయి, అనుమతులు లేకుండానే శాశ్వత నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించారు. దీనికి సంబంధించి రూ. 30 లక్షల ఎమ్మెల్యే నిధుల కోసం ప్రతిపాదనలు పంపడమే కాకుండా, కాంట్రాక్టర్ రవీందర్ రెడ్డి ద్వారా పార్కు ప్రహరీని కూల్చివేసి లోపలికి జేసీబీలను పంపారు.

ప్రజావాణిలో వాకర్స్ ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కమిషనర్ రంగనాథ్, సోమవారం అక్కడ పర్యటించారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, వెంటనే పనులను ఆపించి, కూల్చిన ప్రహరీని పునరుద్ధరించాలని ఆదేశించారు. పాత స్కేటింగ్ రింగ్ స్థలాన్ని తిరిగి ఇందిరా పార్కులో విలీనం చేయాలని స్పష్టం చేశారు. అక్రమంగా గోడ కూల్చిన కాంట్రాక్టరుపై దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

**ఆర్కే పురం ఆఫీసర్స్ కాలనీ: 57 ఏళ్ల పోరాట విజయం**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆర్కే పురం ఆఫీసర్స్ కాలనీలో 1968 నుండి పెండింగ్‌లో ఉన్న 3 వేల గజాల పార్కు స్థల వివాదానికి హైడ్రా ముగింపు పలికింది. తప్పుడు పత్రాలతో ఎల్ఆర్ఎస్ పొంది,



పార్కు స్థలాన్ని కాజేయాలని చూసిన కబ్జాదారులను ఎదురిస్తూ కాలనీవాసులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేశారు.

ఇటీవల హైకోర్టు స్టే ఎత్తివేయడంతో, హైడ్రా అధికారులు సర్జికల్ స్ట్రైక్ తరహాలో మెరుపు దాడి చేసి కబ్జాలను తొలగించారు. పార్కు చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇది పార్కు స్థలం అని బోర్డులు ఏర్పాటు చేశారు.

**నివాసితులకు కమిషనర్ సన్మానం**

ఈ సందర్భంగా ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. సాధారణంగా అధికారులు ప్రజల నుంచి సన్మానాలు అందుకుంటారు, కానీ ఇక్కడ కమిషనర్ రంగనాథ్ గారు దశాబ్దాలుగా పార్కు కోసం పోరాడిన రిటైర్డ్ ఉద్యోగులు, కాలనీ ప్రతినిధులను శాలువాతో సన్మానించారు. ?రిటైర్ అయిన తర్వాత కూడా సమాజం కోసం, ప్రాణవాయువునిచ్చే పార్కు కోసం మీరు చేసిన పోరాటం అందరికీ ఆదర్శం. మీరే అసలైన హీరోలు అని రంగనాథ్ కొనియాడారు. హైడ్రా తీసుకుంటున్న ఈ చర్యల పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను, పార్కులను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తే లేదని హైడ్రా మరోసారి స్పష్టం చేసింది.

# ఉత్తమ నృత్య ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానం




**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 31:**

ఇటీవల జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా వేల్పూర్ మండలంలోని కుకునూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఆడెపు ద్వారకమయి,ఆడెపు విఘ్నేశ్వరి అనే ఇద్దరు విద్యార్థినులు నాట్యగురు బాశెట్టి మృణాళిని ఆధ్వర్యంలో విజయవాడ మరియు తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలేశ్వర ఆలయంలో నిర్వహించిన జాతీయస్థాయి నృత్య ప్రదర్శన పోటీలలో భాగంగా పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి, ప్రగతి పత్రములను మరియు శీల్డ్ లను అందుకోవడం జరిగింది. మంగళవారం పాఠశాలకు చేరుకున్న విద్యార్థినిలకు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సాదరంగా స్వాగతం పలికి ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. వీరిని ప్రోత్సహించిన పాఠశాల బృందాన్ని, జాతీయస్థాయిలో ఎక్కడ కార్యక్రమం జరిగిన అక్కడికి తీసుకువెళ్లి సహకారం అందిస్తున్న నాట్యగురు మృణాళిని మరియు విద్యార్థుల తల్లిదండ్రులైన ఆడెపు అర్చన, రమేష్ గార్లను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి హరిచరణ్ ఉపాధ్యాయ బృందం పతాని గంగాధర్ , శ్రీధర్ రావు,రవీందర్, నాగరాజు, అశోక్, చరణ్ దాస్, మల్లన్న,హరిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ వేముల వీరేశంను కలిసిన వంగాల అవినాష్



**యాదాద్రి భువనగిరి మార్చి 31 (ప్రజా కలం ప్రతినిధి):** ఇటీవల ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు వంగాల అవినాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వేముల వీరేశంకు ప్రభుత్వ విప్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన అవినాష్, ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిం చిన తర్వాత రేవంత్ రెడ్డి సాధారణ ప్రజలు, స్థానిక నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రికి వంగాల అవినాష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పూర్తిగా తెగిపోయిన చేతి ముందుభాగాన్ని అమర్చిన వైద్యులు

సికింద్రాబాద్
మార్చి 31 (ప్రజా కలం ప్రతినిధి)

మెడికవర్ హాస్పిటల్స్, సంగీత్ సికింద్రాబాద్ లో వైద్యులు అత్యంత క్లిష్టమైన మైక్రోసర్జరీ ద్వారా దాదాపు పూర్తిగా తెగిపోయిన ఎడమ చేతి ముందుభాగాన్ని (ఫోర్ ఆర్మ్) విజయవంతంగా మళ్లీ అమర్చి రోగి చేతిని కాపాడారు. రోగి మల్లేష్ తీవ్ర ప్రమాదానికి గురై ఎడమ చేతి ముందుభాగం దాదాపు పూర్తిగా తెగిపోవడంతో అత్యవసర విభాగానికి చేరుకున్నారు. చేతి భాగం కేవలం చిన్న మృదుల కణజాలంతో మాత్రమే అనుసంధానమై ఉండగా, ప్రధాన రక్తనాళాలు, నరాలు, టెండన్లు, రెండు ఎముకలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితి అత్యవసరమని గుర్తించిన ట్రామా సర్జరీ బృందం (ప్లాస్టిక్ సర్జరీ మరియు ఆర్థోపెడిక్స్) వెంటనే శస్త్రచికిత్స ప్రారంభించింది. సుమారు 7 గంటల పాటు




సాగిన ఈ శస్త్రచికిత్సలో ఎముకలను ప్లేటింగ్ ద్వారా స్థిరపరచడం, అల్నార్ ఆర్టరీ మరియు రెండు వీన్లను మరమ్మత్తు చేసి రక్తప్రసరణను పునరుద్ధరించడం, టెండన్ల పునర్నిర్మాణం మరియు నరాల సూక్ష్మ మరమ్మత్తు చేపట్టారు. శస్త్రచికిత్స అనంతరం రోగి చేతిలో రక్తప్రసరణ సక్రమంగా కొనసాగుతుండటం, చేతి వేడిగా ఉండటం, మంచి క్యాపిలరీ రీఫిల్ కనిపించడం వంటి లక్షణాలు గమనించబడ్డాయి. ప్రస్తుతం రోగి స్థిరంగా ఉండి వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. భవిష్యత్తులో పూర్తి పనితీరు కోసం దశలవారీగా రీహాబిలిటేషన్ మరియు ఫిజియోథెరపీ నిర్వహించనున్నారు. ప్లాస్టిక్ సర్జన్ డా. కె. అభినవ్ కుమార్ మాట్లాడుతూ, "ఇది అత్యంత క్లిష్టమైన కేసు. సమయానికి చికిత్స అందించడం మరియు బృందంగా సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ శస్త్రచికిత్స విజయవంతమైంది. సరైన రీహాబిలిటేషన్‌తో రోగి చేతి పనితీరు మెరుగుపడే అవకాశం ఉంది" అని తెలిపారు. ఈ శస్త్రచికిత్సను డా.కె.అభినవ్ కుమార్ నేతృత్వంలో, డా. శ్రీనివాస్ మరియు అనస్థీషియా బృందం కలిసి విజయవంతంగా నిర్వహించారు.



# జూబ్లీహిల్స్‌లో కాలువల కబ్జా
# 300 గజాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

హైదరాబాద్, మార్చి 31 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన జూబ్లీహిల్స్‌లో కబ్జాదారులు ఏకంగా వరద కాలువలనే ప్లాట్లుగా అమ్మేసిన బాగోతాన్ని హైడ్రా రట్టు చేసింది. అక్రమ నిర్మాణాలను మంగళవారం నేలమట్టం చేసి సుమారు 300 గజాల విలువైన స్థలాన్ని కాపాడింది. జూబ్లీహిల్స్ సొసైటీకి గతంలో ప్రాతినిధ్యం వహించిన కొందరు.. కాలువలపైనే 120, 180 గజాల ప్లాట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ కూడా చేసేశారు. దీనిపై సొసైటీలోని ఓ ప్లాట్ యజమాని హైడ్రా 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేశారు. వెంటనే జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి విచారణ చేపట్టిన హైడ్రా.. మాధాపూర్ మెట్రో స్టేషన్, పెద్దమ్మగుడి వైపు నుంచి వచ్చే వరద కాలువల (బాక్స్ డ్రైన్లు)పై ఈ ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారించింది. డ్రైన్లపై భవనాలు నిర్మించేందుకు వీలుగా వేసిన టిన్ షీట్ల ప్రహరీలను, వాచ్‌మ్యాన్ గదులను హైడ్రా సిబ్బంది పూర్తిగా తొలగించారు. అత్యంత విలువైన స్థలంతో పాటు, వరద కాలువలను పరిరక్షించిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# నగరం నలువైపులా హైడ్రా ఆపరేషన్స్

## - కబ్జాదారుల గుండెల్లో వణుకు!
## -8.24 ఎకరాల నాగిరెడ్డి కుంటను కాపాడిన అధికారులు
## -పార్కులు, రహదారుల ఆక్రమణలు గజగజ.. బుల్డోజర్ల గర్జన
## -బౌరంపేటలో రోడ్డుపై షెడ్ల తొలగింపు; అవుషాపూర్‌లో పార్కు స్థలం రక్షణ







హైదరాబాద్,
మార్చి 31 (ప్రజా కలం ప్రతినిధి)

రాజధాని నగరం చుట్టుపక్కల ఆక్రమణదారులు, భూబకాసురుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ హైడ్రా (HYDRAA) మంగళవారం ఉగ్రరూపం దాల్చింది. నగరం నలువైపులా ఏకకాలంలో దాడులు నిర్వహించి భారీ ఎత్తున ప్రభుత్వ భూములను, చెరువులను, పార్కు స్థలాలను స్వాధీనం చేసుకుంది. ప్రధానంగా ఐటీ కారిడార్‌కు ఆనుకుని ఉన్న మంచిరేవుల నాగిరెడ్డి కుంటతో పాటు, ఘట్‌కేసర్, దుండిగల్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది.

-చెరువును మింగేయాలనుకున్న 'బడా' ప్లాన్ అట్టర్ ఫ్లాప్!

-రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలోని 8.24 ఎకరాల నాగిరెడ్డి కుంటను మాయం చేసేందుకు రియల్ ఎస్టేట్ మాఫియా చేసిన భారీ కుట్రను హైడ్రా భగ్నం చేసింది.

-కబ్జా పర్వం: బడా నిర్మాణ సంస్థలు చెరువు కనిపించకుండా ఏకంగా 20 ఫీట్ల టిన్ షీట్లతో భారీ గోడలు నిర్మించాయి. ఒక సంస్థ 4 ఎకరాలు, మరో సంస్థ 3 ఎకరాలు, ఇక ఒక మాజీ ప్రజాప్రతినిధి ఏకంగా ఒక ఎకరాన్ని కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు సిద్ధపడ్డారు.

-హైడ్రా చర్య: రికార్డుల ప్రకారం అది చెరువు అని నిర్ధారించుకున్న అధికారులు, మంగళవారం జేసీబీలతో రంగంలోకి దిగి అక్రమ షెడ్లు, ప్రీకాస్ట్ గోడలను కూల్చివేశారు. అనంతరం చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసి 'హైడ్రా' హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

-150 ఫీట్ల రోడ్డుకు విముక్తి.. షాపుల దందా క్లోజ్!

-మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్--గండిమైసమ్మ మండలం బౌరంపేటలో హైడ్రా తన ప్రతాపం చూపింది. గండిమైసమ్మ--మియాపూర్ ప్రధాన రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించింది.

-ట్రాఫిక్ కష్టాలకు చెక్: రోడ్డు మార్జిన్ ఆక్రమించి ఓ వ్యక్తి నిర్మించిన 10 షెడ్లను (స్క్రాప్ దుకాణాలు) అధికారులు నేలమట్టం చేశారు. రెండు నెలల క్రితమే నోటీసులు ఇచ్చినప్పటికీ ఖాళీ చేయకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇన్నాళ్లు వాహనదారులకు చుక్కలు చూపించిన ట్రాఫిక్ సమస్య తీరిపోయింది.

-1440 గజాల పార్కు స్థలం రక్షణ

- ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 68లో ఉన్న పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడింది. 1987 నాటి లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన 1440 గజాల స్థలాన్ని కొందరు కేటుగాళ్లు 6 ప్లాట్లుగా మార్చి విక్రయించే ప్రయత్నం చేశారు.

-ప్రజావాణి ఫిర్యాదుతో యాక్షన్: స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన హైడ్రా, అమ్మకాలు జరుగుతున్న సమయంలోనే అడ్డుకుని అక్కడ ఫెన్సింగ్ వేసింది. ప్రభుత్వ ఆస్తిని కాపాడినందుకు స్థానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

-మొత్తానికి మంగళవారం నాటి హైడ్రా ఆపరేషన్లతో అక్రమ కట్టడాల యజమానుల్లో వణుకు మొదలైంది. ప్రభుత్వ భూములను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తే లేదని అధికారులు స్పష్టం చేశారు.

# భువనగిరిలో అంబేద్కర్ జయంతి

# కవాత్ సభకు కరపత్రం ఆవిష్కరణ



భువనగిరి మార్చి 31 (ప్రజా కలం ప్రతినిధి)

ఏప్రిల్ 14న జరగనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న బ్లూ-గ్రీన్-బ్లాక్ కవాత్ సభకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం భువనగిరిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ పిడమర్తి రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో బండారి శివశంకర్, మహమ్మద్ హుస్సేన్ ఉదయ్, దేవరకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు. కవాత్ సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.




# సికింద్రాబాద్ కాంగ్రెస్ లో సీనియర్లకు గుర్తింపు దక్కడం లేదు.

సికింద్రాబాద్: మార్చ్ 31: ప్రజా కలం ప్రతినిధి

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు గుర్తింపు లేకుండా పోతుందనీ పలువురు ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆవేధన చెందుతున్నారు. ఈ మేరకు పల్లపు కుమార్(వెంకటేష్), బోదాస్ వెంకటేష్ తదితరులు మాణికేశ్వర్ నగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏలాంటి విలువ లేదన్నారు. గతంలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కార్యకర్తలకు ఎంతో ప్రాధాన్యత ఉండేదనీ గుర్తు చేశారు. పార్టీ పరంగా ఏలాంటి సమస్యలున్నా నేరుగా పార్టీ పెద్దలకు చెప్పుకునే అవకాశం ఆనాడు ఉండేదన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తామనీ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు వేధికలపై చెప్పారు కానీ అది కార్యరూపం దాల్చడం లేదన్నారు. కనీసం మంత్రులను కలిసే అవకాశం లేదనీ పేర్కొంటున్నారు. సికింద్రాబాద్ ఇంచార్జి కేవలం డబ్బులు ఉన్న వారికే ప్రిపరెన్స్ ఇస్తున్నాడనీ వారు ఆరోపిస్తున్నారు. నిన్నా మొన్న పార్టీలో చేరిన వారికే ప్రాధాన్యత ఇస్తూ పార్టీ సీనియర్ కార్యకర్తలను విస్మరించడం బాధాకరమన్నారు. 30 ఏళ్లుగా సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా ఉంటూనే ఎన్నికలప్పుడు పార్టీ జెండా మోస్తూనే ఉన్నామన్నారు. పార్టీ ద్వారా తమకు ఏలాంటి లబ్ది చేకూరకున్నా మరో వైపు కాంట్రాక్టర్లుగా తాము వివిధ ప్రభుత్వ పనులను పూర్తి చేశామన్నారు. సంత్సరాల తరబడి వాటి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నామనీ అన్నారు. తమ సమస్యలను ప్రభుత్వ పెద్దలకు చెపుకుందామంటే వీలు లేని పరిస్థితి ఉందన్నారు. ఈ సమావేశంలో వేముల వెంకటేష్, బోదాస్ జగన్. పి. రాజు, కృష్ణమూర్తి తదితరులున్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

## -మూడు నెలల రేషన్ బియ్యం ఒకే సారి పంపిణీ -అదనపు కలెక్టర్ వెంకారెడ్డి

వలిగొండ మార్చి 31 ప్రజా కలం:ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్,మే,జూన్ మూడు నెలల రేషన్ పంపిణీని ఏప్రిల్ 2026 లో అందజేస్తున్నట్లు అదనపు కలెక్టరు (పౌరసరఫరాల శాఖ) వెంకారెడ్డి తెలిపారు.మంగళ వారం జిల్లా అదనపు కలెక్టర్ వెంక రెడ్డి తహశీల్దార్ కార్యాలయ్యని ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు.కావున రేషన్ లబ్ధిదారులు రేషన్ షాపుల నుండి మూడు నెలల బియ్యం కోటాను ఏప్రిల్ 2026 మాసంలోనే పొందాలనీ,లబ్ధిదారులు అందుకు అనుగుణంగా సంచులు,రవాణా సౌకర్యం చూసుకోవలసినదిగా సూచించారు.జిల్లాలో ఉన్నటువంటి 2,50,789 రేషన్ కార్డులలోని 7,91,142 మంది యూనిట్లకుగాను 15,031.035 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించినట్లు తెలిపారు.అనంతరం కలెక్టరు(పౌరసరఫరాలు) వెంకారెడ్డి వలిగొండ మండలంలోని గన్ని గోదాము, బఫర్ గోదాము,పెట్రోల్ బంకు, వాసవి రైస్ మిల్,తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలోని భూ రికార్డులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ రోజా రాణి,డిఎం హరికృష్ణ,డిటి బాలమణి,ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాహసిల్దార్ దశరథ తదితరులు ఉన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com